


నేటి దినపత్రిక **సూర్య**

www.suryaa.com

**ప్రకాశం బాపట్ల**

గురువారం | 29 మే 2025


# మహానాడు అతిపెద్ద పండుగ

**తెలుగుజాతి ఉన్నతంగా ఎదగాలన్నదే చంద్రబాబు ఆశయం**

**విశాఖ వేదికగా జూన్ 21న ప్రపంచ యోగా దినోత్సవం**

**దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చిన యోగా**

**ఏడుపదుల వయసులో ఆరోగ్యవంతులుగా సీఎం చంద్రబాబు**

**మహానాడు సభలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు**

**సూర్యప్రతినిధి, ఒంగోలు**



తెలుగుదేశం పార్టీ సైనికులకు, కుటుంబ సభ్యులకు అతి పెద్ద పండుగ మహానాడుని, కడప గడ్డపై మహానాడు చరిత్ర సృష్టించిందని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. బుధవారం కడపలో రెండో రోజు మహానాడు సందర్భంగా ఎమ్మెల్యే సాంబశివరావు యోగా తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ అన్న నందమూరి తారక రామారావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని తెలుగు ప్రజలందరూ ఉత్సవంలా, పండుగలా మహానాడు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. తెలుగుజాతి ప్రగతి కోసం నిరంతరం పనిచేస్తూ, 47 ఏళ్ళ ప్రజా జీవితంలో నాలుగు పర్యాయాలు ముఖ్యమంత్రిగా, నిత్య కృషీవలుడు, స్వర్ణాంధ్ర నిర్మాతగా చంద్రబాబు విశేష కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఎన్టీఆర్ ప్రేరణతో చంద్రబాబు మార్గదర్శకత్వంలో తెలుగుదేశం పార్టీ భవిష్యత్తు ఆశా కిరణం యువ నాయకుడు మంత్రి లోకేష్ అని పేర్కొన్నారు. రాజకీయ సభలో యోగా మీద తీర్మానం చేసి ప్రవేశపెట్టడం దేశ రాజకీయ చరిత్రలో అరుదైన సంఘటన పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయుడుపై అపారమైన నమ్మకంతో ప్రధానమంత్రి ఇంటర్నేషనల్ యోగాడే విశాఖపట్నంలో నిర్వహించడానికి నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. చంద్రబాబు ఒక స్ఫూర్తిగా కలిగించేలా జూన్ 21న గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు నెలకొల్పేలా ఐదు లక్షల మందితో సమక్షంలో యోగా విన్యాసనాలు చేస్తూ, రాష్ట్ర వ్యాప్తంగా రెండు కోట్ల మంది యోగ విన్యాసనాలు చేసే విధంగా చర్యలు చేపట్టారన్నారు. ఆరోగ్యవంతమైన వ్యక్తిగా, ఏడు పదుల వయసులో నిర్మలమైన మనసుతో చేసే పని ఏకాగ్రతతో శరీరంపై పట్టు ఉన్న వ్యక్తి శక్తి మన ముఖ్యమంత్రి చంద్రబాబు అని పేర్కొన్నారు. నిచ్చలమైన మనసు ఒక స్పష్టత కలిగిన ఆలోచనతో ఉన్నారంటే యోగా ప్రధాన భూమిక పోషిస్తుందని తెలియజేశారు.

# విద్యుత్తు రంగానిదే కీలకం

**విద్యుత్తు సంస్కరణలు తెచ్చిన వ్యక్తి సీఎం చంద్రబాబు**

**2019 నాటికి రాష్ట్రంలో మిగులు విద్యుత్తు**

**విద్యుత్తు వ్యవస్థను సర్వనాశనం చేసిన వైకాపా**

**తొమ్మిది సార్లు విద్యుత్తు ఛార్జీలు పెంపు**

**నేటికీ ఆ భారం పడేలా చేశారని మంత్ర గొట్టిపాటి రవికుమార్ ఆగ్రహం**



**సూర్యప్రతినిధి, ఒంగోలు**

రాష్ట్రం ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే విద్యుత్ రంగం పాత్ర కీలకమని సీఎం నారా చంద్రబాబు ఎప్పుడూ చెప్తుంటారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. దేశంలో విద్యుత్ సంస్కరణలు తీసుకువచ్చిన రాష్ట్రం ఏదైనా ఉందంటే అది ఆంధ్రప్రదేశ్ మాత్రమే అన్నారు. 2004-14 మధ్య కాలం విద్యుత్ వ్యవస్థ పరిస్థితి ఏ విధంగా ఉండేదో మీ అందరికి తెలియనిది కాదని, రోజుకు 5-6 గంటలు విద్యుత్ కోతలు ఉండేవి అన్నారు. రాష్ట్ర విభజన తరువాత నవ్యాంధ్రప్రదేశ్ లో మిగులు విద్యుత్ ఉండే విధంగా తీర్చిదిద్దిన ఘనత సీఎం నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. 24 గంటలు విద్యుత్ అందించిన రాష్ట్రంగా నిలిచిందని గుర్తుచేశారు. 2019లో అధికారం నుంచి దిగిపోయే నాటికి మిగులు విద్యుత్ ఉన్న రాష్ట్రంగా నిలిచిందని, 2019-24 మధ్య కాలంలో విద్యుత్ వ్యవస్థను సర్వనాశనం చేశారని దుయ్యబట్టారు. అంతేకాకుండా 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై మోయలేని భారం మోపారన్నారు. వైసీపీ తన ఐదేళ్ల పాలనలో కేవలం విద్యుత్ వ్యవస్థలోనే రూ.1.29 వేల కోట్లు అప్పులు చేసి ప్రజలపై నేటికీ భారం పడేలా చేశారని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి గ్రీన్ ఎనర్జీపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల ఉద్యోగ కల్పనకు టీడీపీ సారథ్యంలోని కూటమి ప్రభుత్వం ఒక్క విద్యుత్ వ్యవస్థ నుంచే 5 లక్షల ఉద్యోగాలు కల్పించే విధంగా కృషి చేస్తుందని తెలియజేశారు.






## రెండో రోజు అదే జోరు

కడపలో జరుగుతున్న మహానాడు పండుగ రెండోరోజు బుధవారం రెట్టింపు ఉత్సాహంతో ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజాప్రతినిధులు కనిపించారు. మరోమారు ఏకగ్రీవంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులుగా ఎంపికైన నారా చంద్రబాబు నాయుడ్ని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ఉమ్మడి ప్రకాశం జిల్లా మంత్రులు, ఎంపిలు, శాసన సభ్యులు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, పార్టీ ముఖ్యనేతలు ఉన్నారు.



## ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయం



## సీఎం చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపిన గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా మరోసారి ఎన్నికైన ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకు దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి శుభాకాంక్షలు తెలిపారు. 1995 నుంచి 30 ఏళ్లుగా పార్టీ అధ్యక్షుడిగా అసమాన నాయకత్వంతో తెలుగుదేశం పార్టీని దేశంలోనే అగ్రగామి రాజకీయ శక్తిగా తీర్చిదిద్దిన చంద్రబాబు నాయకత్వం అనితర సాధ్యం, చంద్రబాబు నాయకత్వం, విజనరీ ఆలోచనలు, రాష్ట్రాభివృద్ధికి చేస్తున్న కృషి యావత్తు తెలుగు జాతికి స్ఫూర్తిదాయకం అని తెలిపారు. ఆయన నాయకత్వంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు ఐక్యంగా పనిచేస్తూ రాష్ట్ర ప్రజలకు మరిన్ని సంక్షేమ, అభివృద్ధి పథకాలను అందించేందుకు పునరంకితం కావాలని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ తెలిపారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



బాపట్ల మేజర్ న్యూస్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు102వ జయంతి సందర్భంగా బాపట్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ఆదేశానుసారం బాపట్ల జిల్లా బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు ఆధ్వర్యంలో నందమూరి తారకరామారావు విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలవేసి, కేక్ కట్ చేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షులు వడ్లమూడి వెంకటేశ్వర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు బూర్లె రామ సుబ్బారావు,శీలం శ్రీనివాసరావు, కొల్లూరి వెంకట్రావు, కుట్టుబోయిన రమేష్,షన్ముక, రమేష్, చేజెర్ల సతీష్, అంకాల శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు




భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు 102 వ జయంతి వేడుకలు మండల పరిధిలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కడప మహానాడుకు ముఖ్య నేతలు తరలివెళ్లిన నేపథ్యంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా సూచనల మేర మండల కేంద్రమైన భట్టిప్రోలు వ్యవసాయ మార్కెట్ సమీపంలో ఉన్న ఎన్టీఆర్ నిలువెత్తు విగ్రహానికి ప్రముఖ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు హబీబుల్లాఖాన్, (తాలు)ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో డొక్కు శ్రీనివాసరావు,బలిజేపల్లి అర్జున రావు,శంషుద్దీన్,డొక్కు సాయి బాబా,కౌతరపు శివ నాగేశ్వరరావు,ఆదిన బసవ పున్నయ్య,గొరిపర్తి శీను, మణికంత,వేల్పూరి నాగేశ్వరరావు,కొలుసు శ్రీమన్నారాయణ, కలాం,హసన్ బెగ్,అద్దేపల్లి శీను,తదితరులు పాల్గొన్నారు.అనంతరం స్వీట్స్ పంచిపెట్టారు.

## నిజాంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో...



నిజాంపట్నం, మేజర్ న్యూస్: తెలుగువారి ఆత్మగౌరవం విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారకరామారావు ఒక సామాన్య వ్యక్తి కాదు మహాశక్తిని ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి అన్నారు. ఎన్టీఆర్ 102 వ జయంతి సందర్భంగా బుధవారం నిజాంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఎన్. నాగలక్ష్మి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఎన్టీఆర్ చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎం. రవిశంకర్, పంచాయితీ కార్యదర్శి ఎం. శ్రీనివాసరావు, ఎంపీటీసీ నాజర్ ఖాన్, జూనియర్ అసిస్టెంట్ రామకృష్ణ, టి ఏ జాఫర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ జయంతి తెలుగు జాతికి పండగ రోజు: ఎమ్మెల్యే వేగేశన



సూర్యప్రతినిధి, బాపట్ల: కడపలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కన్నుల పండుగగా జరుగుతున్న మహానాడు కార్యక్రమంలో పాల్గొన్న బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుగపు రుషుడు, విశ్వవిఖ్యాత నటసార్వ భౌముడు, తెలుగు వారి ఆరాధ్య దైవం, తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు, సంక్షేమానికి కొత్త బాట చూపిన సంఘ సంస్కర్త, 'అన్న' నందమూరి తారక రామారావు 102వ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నాను అని బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు తెలియజేశారు. పేద ప్రజలకు కూడు, గూడు, గుడ్డ అనే మూడు అవసరాలను తీర్చడమే తన జీవితాశయంగా భావించిన ధీరోదాత్తుడు అన్న ఎన్టీఆర్. 'సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు' అనే నినాదంతో ప్రజాస్వామ్యానికి కొత్త అర్థం చెప్పిన దార్శనికుడు ఎన్టీఆర్. అన్నగా ఆడబిడ్డలకు ఆస్తి హక్కు ఇచ్చినా, మండల వ్యవస్థతో పాలనారంగాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్లినా, పక్కా ఇళ్ల నిర్మాణంతో పేదలకు అండగా నిలిచినా, కిలో రెండు రూపాయలకే బియ్యాన్ని అందించి పేదల ఆకలి తీర్చినా ఏది చేసినా ఆయన మనసులో ఉన్నది ఒక్కటే "నా తెలుగు జాతి సగౌరవంగా తలెత్తుకు నిలబడాలి" అనే సంకల్పమే. చరిత్రలో స్థానం సంపాదించుకోవడం కాదుచరిత్రనే సృష్టించిన చిరస్మరణీయుడు అన్న ఎన్టీఆర్. ఈనాటికీ తెలుగుదేశం ఉజ్వలంగా ప్రకాశిస్తున్నదంటే అది ఆయన ఆశీర్వాదబలమే. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## తెలుగుజాతికి కీర్తి ప్రతిష్టలు తెచ్చిన వ్యక్తి ఎన్టీఆర్



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: ప్రపంచవ్యాప్తంగా ఈరోజు స్వర్గీయ నందమూరి తారక రామారావు 102 వ జయంతిని పురస్కరించుకుని పండుగ జరుపుకుంటున్నారని యం యల్ ఏ అందబాబు అన్నారు.బుధవారం మహానాడు ప్రాంగణం లో అయన మాట్లాడుతూ 1982 మార్చి 29న ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారని,పార్టీని స్థాపించి ఈ రోజుకు 43 సంవత్సరాలు అవుతుంది.అప్పట్లో రాజకీయం అంటే సామాన్యుడికి అందుబాటులో లేకుండా కొంతమందికి మాత్రమే న్యాయం చేసేలా ఉన్న రోజుల నుంచి,ఎన్టీఆర్ పార్టీని స్థాపించి ప్రతి ఒక్కరికీ సామాజిక న్యాయాన్ని అందించారని, పేదవాడి కోసం కూడు,గూడు,గుడ్డ అందించడమే ప్రధాన ధ్యేయంగా భారత రాజకీయ చరిత్రలో సంక్షేమ అధ్యాయానికి రామారావు శ్రీకారం చుట్టారని తెలిపారు. తెలుగుజాతికీ, తెలుగు భాషకు దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన వ్యక్తి ఎన్టీఆర్.జాతీయ స్థాయిలో కాంగ్రెస్సేతర పక్షాలను ఏకం చేసి పోరాటం చేసిన వ్యక్తి ఎన్టీఆర్ ఒక్కరేనన్నారు. చంద్రబాబుని అక్రమంగా అరెస్టు చేసి జైల్లో పెడితే దాదాపు 57 దేశాల ప్రతినిధులు,ప్రజలు నిరసనలు తెలిపారని అన్నారు.నారా లోకేష్ 3 వేల కి.మీ పైగా పాదయాత్ర చేసి రాష్ట్రంలో యువత,నిరుద్యోగుల సమస్యలు తెలుసుకుని వారి కోసం 20 లక్షల ఉద్యోగాల కల్పనకు కృషి చేస్తున్నారన్నారు.రాబోయే రోజుల్లో నారా లోకేష్ ఆధ్వర్యంలో తెలుగు జాతి కీర్తిని విశ్వవ్యాప్తంగా అభివృద్ధి చేస్తారని దానికి మనమందరం కృషి చేయాలని కోరుకుంటున్నానని ఆనందబాబు పేర్కొన్నారు.



## కడపలో కర్లపాలెం టీడీపీ శ్రేణులు

కర్లపాలెం, మేజర్ న్యూస్. కడపలో జరుగుతున్న మహానాడు కార్యక్రమంలో కర్లపాలెం మండల టీడీపీ నాయకులు చాపల సాయి శ్రీనివాస్ యూనిట్ ఇంచార్జి చీరాలశ్రీనివాసరెడ్డి,మాడా శ్రీనివాసరావు,బాపట్ల నియోజకవర్గ ఎస్సి సెల్ అధ్యక్షులు మద్దాల ముసలయ్య,మాజీ ఎంపీటీసీ షేక్ బాజి, పెదగొల్లపాలెం మాజీ సర్పంచ్ పమిడి వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు అన్న నందమూరి తారక రామారావు 102వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. రాజకీయాల్లో బీసీలకు అవకాశాలు కల్పించి అన్నీ వర్గాల వారికీ సముచిత స్థానం కల్పించిన ఘనత ఎన్టీఆర్‌దే అని కొనియాడారు.

## ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ సజీవుడు





పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: దివంగత స్వర్గీయ నందమూరి తారక రామారావు 102వ జయంతి వేడుకలు సందర్భంగా బుధవారం పుల్లలచెరువు తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు మేడికొండ అనిల్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కేక్ కట్ చేశారు. ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలను స్థానికంగా పెద్దఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలుగువారి కీర్తిని ప్రపంచవ్యాప్తంగా వ్యాప్తి చేసింది ఎన్టీఆర్ అని పుల్లలచెరువు నాయకులు అన్నారు. నటుడిగా సినీ రంగానికి ఆయన అందించిన సేవ, రాజకీయాల్లో తీసుకొచ్చిన పెనుమార్పులు నేటి తరానికి వివరించారు. ఎన్టీఆర్ సంచలనాలకు మారుపేరని, తెలుగువాడిగా జన్మించడం పూర్వజన్మ సుకృతమని ఆయనను అనేవారని గుర్తుచేశారు. తెలుగు వారి గుండెల్లో ఎన్టీఆర్ స్థానం పదిలమన్నారు. ఎన్నికల సమయంలో యావత్ ప్రవాసులు తమ ఓటుహక్కుతో అరాచక ప్రభుత్వాన్ని సాగనంపి.. ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయుడంలో కీలక భూమిక పోషించారని ఉద్ఘాటించారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో సీఎం చంద్రబాబుకు ప్రవాసులు సహకరించాలని ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ జయంతి వేడుకలు



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: నియోజకవర్గ పార్టీ శాసన సభ్యులు డా.ముక్కు ఉగ్ర నర్సింహా రెడ్డి ఆదేశాల మేరకు స్వర్గీయ ఎన్టీఆర్ జయంతి సందర్భంగా మండల హెడ్ క్వార్టర్‌లో గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించటం జరిగింది. ఈ కార్యక్ర మంలో నియోజకవర్గ తెలుగురైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, చోడవరం, వెలిగండ్ల మాజీ సర్పంచ్‌లు సానా జయపాల్ రెడ్డి, సోము సౌడారెడ్డి, మరపగుంట్ల, గన్నవరం, గోకులం పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి శ్రీనివా సులు రెడ్డి, చందా కాశీరెడ్డి, బత్తుల వెంకటేశ్వర్లు రెడ్డి, అని శెట్టి సుబ్బారావు, పందు, నాయకులు కామిరెడ్డి వెంకటే శ్వర్లు రెడ్డి, చిట్టి నరసింహారావు, సందడి మల్లిఖార్జున రెడ్డి, తాల్లూరి రమణయ్య, బండి శ్రీనివాసులు, తోపుడు శ్రీను, చెన్నకేశవ రెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి రోజు యోగాతో ఆరోగ్యం



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ప్రతిరోజు యోగాతో ఆరోగ్యవంతులుగా జీవించవచ్చు అని మండల ఎంపీడీవో షేక్ మహబూబ్ బాషా బుధవారం తెలిపారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా రెండో రోజు బుధవారం ఉదయం స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఎంపీడీవో షేక్ మహబూబ్ బాషా ఆధ్వర్యంలో యోగా శిక్షణా తరగతులు నిర్వహించారు యోగా శిక్షకులచే ఉద్యోగులకు, ప్రజలకు యోగాంధ్ర అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా యోగా శిక్షకులు మాట్లాడుతూ సెల్ ఫోన్ వినియోగం పెరిగి ప్రతి ఒక్కరు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని అందువలన ప్రతిరోజు కొంతసేపు యోగా చేయాలన్నారు. ఎంత ఒత్తిడి ఉన్న ప్రజలు క్రమం తప్పకుండా యోగా, వాకింగ్ చేయాలన్నారు. అనంతరం వివిధ శాఖల ఉద్యోగుల చేత యోగాసనాలు చేయించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా, డిప్యూటీ ఎంపీడీవో ఒంగోలు అన్నమ్మ, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.





# ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయం

**సినీ, రాజకీయ రంగాల్లో చెరగని ముద్ర**

**పేదల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా సుపరిపాలనకు శ్రీకారం**

**ప్రపంచ దేశాలకు తెలుగోడి సత్తాచాటిన మహోన్నతుడు**

**ఎన్టీఆర్ ఆశయ స్ఫూర్తితో అభివృద్ధికి బాటలు**

**ఒంగోలులో ఘనంగా స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు**

**ఎన్టీఆర్ విగ్రహానికి పూలదండలతో కలెక్టర్ అన్సారియా, టిడిపి నేతలు ఘన నివాళి**

**స్పందన కార్యాలయంలో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : దేశస్థాయిలోనే కాకుండా ప్రపంచ స్థాయిలో తెలుగు వారికి ఒక గుర్తింపు తీసుకురావడంలో గాని, పరిపాలనలో అనేక సంస్కరణలు తీసుకువచ్చి మండల వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకు పాలన తీసుకురావడంలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు కృషి తెలుగు ప్రజల మనస్సులో స్థిరస్థాయిగా నిలిచిపోతుందని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా అన్నారు. మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకొని బుధవారం ఒంగోలు కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాల్లో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇండియన్ సినిమా రంగంలో తెలుగు సినిమా రంగానికి, తెలుగు బాషకు, తెలుగు సాంస్కృతిక రంగానికి మంచి గుర్తింపు రావడానికి, అలాగే పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం తేవడంతో పాటు మండల వ్యవస్థ, 2 రూపాయలకే కిలో బియ్యం వంటి అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టిన ఘనత స్వర్గీయ నందమూరి తారక రామారావుకి దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ సందర్భంగా స్వర్గీయ నందమూరి తారక రామారావు



జీవిత చరిత్ర పై సమాచార పౌర సంబంధాల శాఖ ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను జిల్లా కలెక్టర్, అధికారులు, ప్రజలు ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్వర్గీయ నందమూరి తారక రామారావు సినీ రంగ పరంగా, పాలనా పరంగా చేసిన సేవలను కృషిని కొనియాడారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలో పాల్గొన్న వారికి జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మెమోంటోలను అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యు అధికారి చిన ఓబులేసు, ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర రావు, మెప్మా పిడి శ్రీహరి, సెట్నల్ సీఈఓ శ్రీమన్నారాయణ, వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

### ఎన్టీఆర్ విగ్రహానికి కలెక్టర్, టిడిపి నేతలు నివాళి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని, దేశ, ప్రపంచ స్థాయిలో మొదటి స్థానంలో నిలపడమే స్వర్గీయ నందమూరి తారక రామారావుకి మనం ఇచ్చే ఘనమైన నివాళి అని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకుని బుధవారం ఉదయం ఒంగోలు అద్దంకి బస్టాండ్ సెంటర్లో గల నందమూరి తారక రామారావు విగ్రహానికి జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలక్రిష్ణ, పిడిసిసి బ్యాంకు చైర్మన్‌గా నియమితులైన డాక్టర్ కామేపల్లి సీతారామయ్య, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీప్రసన్న, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకుని విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించారన్నారు. వీరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసిన సేవలను, సినీరంగ అభివృద్ధికి చేసిన కృషిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ఆంధ్రరాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని తెలియజేశారు.




## ఒంగోలు టిడిపి కార్యాలయంలో ఘనంగా జయంతి వేడుకలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : స్వర్గీయ ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తామని తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను బుధవారం ఒంగోలులోని టిడిపి కార్యాలయంలో తెలుగు తమ్ముళ్ళు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పిడిసిసి బ్యాంకు ఛైర్మన్ డా. కామేపల్లి సీతారామయ్య, కమ్మవారి సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మండవ మురళీ కృష్ణతో పాటు పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు, తెలుగు మహిళలు హాజరైయ్యారు. ముందుగా కార్యాలయ ఆవరణలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూల దండలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం కేక్‌ను కట్ చేశారు. నేతలు మాట్లాడుతూ ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయం. ఆయన ఆశయ స్ఫూర్తితో నేడు సిఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్నారన్నారు.

## నేడు మహానాడు సభకు పామూరు నుంచి ప్రత్యేక బస్సులు



పామూరు, మేజర్ న్యూస్ : కనిగిరి నియోజక వర్గ శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహరెడ్డి ఆదేశాల మేరకు నేడు కడప నగరంలో జరిగే మహానాడు బహిరంగ సభకు పామూరు మండలం నుండి టిడిపి శ్రేణుల కోసం ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు పామూరు మండల టిడిపి అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు.నేడు ఉదయం ఏడు గంటలకు బస్సులు బయలుదేరుతాయన్నారు. బొట్ల గూడూరు సెంటర్ నుండి ఒక బస్సు, కంబాలదిన్నె సెంటర్ నుండి ఒక బస్సు, ఇనిమెర్ల నుండి ఒక బస్సు, వగ్గంపల్లి సెంటర్ నుండి ఒక బస్సు, పామూరు మండల టిడిపి కార్యాలయం దగ్గర నుండి ఒక బస్సు బయలుదేరతా యన్నారు. టిడిపి కార్యకర్తలు, అభిమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పువ్వాడి వెంకటేశ్వర్లు కోరారు.







## తెలుగుజాతికి చంద్రబాబు స్ఫూర్తి

**సీఎం చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపిన కోటపాటి జనార్ధన్‌రావు**

పామూరు, మేజర్‌న్యూస్: టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా సీఎం నారా చంద్రబాబు నాయుడు మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధనరావు శుభాకాంక్షలు తెలిపారు. 1995 నుంచి 30 ఏళ్లుగా పార్టీని నడిపిస్తూ దేశంలోనే అగ్రగామి శక్తిగా తీర్చిదిద్దిన చంద్రబాబు నాయకత్వం అపూర్వం అన్నారు. ఆయన విజనరీ ఆలోచనలు, అభివృద్ధిపట్ల నిబద్ధత తెలుగువారికి స్ఫూర్తిగా నిలుస్తున్నాయని తెలియజేశారు.

## పుణ్యశ్లోక అహల్యాబాయి హోల్కర్ జీవితం ఆదర్శనీయం

**ఒంగోలులో ఘనంగా 300వ శత జయంతి వేడుకలు, బిజేపి నేతలు ర్యాలీ**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : పుణ్యశ్లోక అహల్యాబాయి హోల్కర్ 300వ శత జయంతి వేడుకలు ఒంగోలులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర, జిల్లా నేతలు ఒంగోలులో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ నగరంలోని బాపూజీ కాంప్లెక్స్ నుండి బస్టాండ్, లంబాడి డొంక, ఏకేవికే కాలేజీకు వరకు కొనసాగింది. ఈ ర్యాలీలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ బిట్ర శివన్నారాయణ, బిజెపి రాష్ట్ర కార్యదర్శి రాజేశ్వరి, జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాస్, జిల్లా కన్వీనర్ జే రమాదేవి, జిల్లా కో కన్వీనర్ ఆశ రావు, బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు పివి శివారెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి శివాజీ, మాకి నేని అమర సింహ బిజెపి నాయకులు దండు శీను , రాధాకృష్ణ, దామోదర్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం కళాశాలలో జయంతి సభను నిర్వహించారు.



సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# భూ సంరక్షణ, పర్యావరణ సంరక్షణ అధికారులదే: కలెక్టర్

సూర్య ప్రతినిధి బాపట్ల: జల వనరుల సమీపంలోని భూములు, పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి చెప్పారు. తడి భూమి సంరక్షణ జిల్లా స్థాయి కమిటీ సమావేశం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బుధవారం జరిగింది. తడి భూమి సంరక్షణపై కమిటీలోని అధికారులు బాధ్యత వహించాలన్నారు. జలవనరులను సంరక్షిస్తేనే తడి భూమిని భద్రంగా ఉంచగలమన్నారు. భావితరాలకు జల వనరులు, వాటి వెంట ఉండే తడి భూమిని సంరక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. తడి భూములను సంరక్షించాలని సుప్రీంకోర్టు స్పష్టమైన



ఆదేశాలు జారీ చేసిందన్నారు. వాటిని విధిగా పాటించాల్సి ఉందన్నారు. జిల్లాలో 601 తడి భూములు ఉన్నాయని అటవీ ప్రాంతంలో 42, రెవిన్యూ పరిధిలో 53, జల వనరుల శాఖ పరిధిలో 230, మత్స్యశాఖ, పరిధిలో 76 ఉండగా, పంచాయితీ, ఆర్డబ్ల్యూఎస్ పరిధిలో 128 చెరువులు ఉన్నాయన్నారు. ఉప్పు ప్రాంతాలలో సిద్ధంగా నాలుగు చెరువులు ఉన్నాయన్నారు. అలాంటి తడి భూములను వాణిజ్య అవసరాలకు వినియోగించరాదన్నారు. అలాంటి భూముల చుట్టూ రసాయనాల వినియోగం నిషేధమన్నారు. ఆ ప్రాంతాలలో చెత్త వేయడం, వ్యర్థాలను కుప్పగా వేయరా దన్నారు. పక్షులను చంపడం, జీవాల ఖలేబరాలను సమీపంలో వేయరాదన్నారు. ఆక్వా సాగు, ప్రాసెసింగ్ యూనిట్లు, రసాయనాలు వెలువడే ఫ్యాక్టరీలు ఆ ప్రాంతాల్లో నిషేధం అన్నారు. కోర్టు ఆదేశాల మేరకు సమగ్ర ప్రణాళిక రూపొందించాలని అటవీ శాఖ అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో అటవీశాఖ అధికారి వినోద్ కుమార్, కమిటీలోని సభ్యులైన వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

కనిగిరి, మేజర్‌న్యూస్: స్థానిక అమరావతి గ్రౌండ్‌లో టీడీపి వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు 102 జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి టిడిపి నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేకు కట్ చేసి కార్యకర్తలకు పంచి పెట్టారు. జోహార్ ఎన్టీఆర్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్, టీడీపి నాయకులు గుడిపాటి ఖాదర్, రోషన్ సంధాని, శ్యామల వెంకటేశ్వర్లు, జాని, బారా ఇమామ్, నజీముద్దీన్, గయాజ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

### ఎంపిడిఓ కార్యాలయంలో ...



కనిగిరి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దంతులూరి ప్రకాశం, డివిజనల్ అభివృద్ధి అధికారి శ్రీనివాసులు రెడ్డి, డిప్యూటీ ఎంపిడిఓ శ్రీరామ్ మోహన్ రెడ్డి, పరిపాలన అధికారి జె.ప్రాన్సిస్ బాబు, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

### పాలేటిపాడులో....



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పాలేటిపాడు గ్రామంలో నందమూరి తారక రామారావు జయంతి కార్యక్రమం ఆ గ్రామ సర్పంచ్ కె.మోహన్ గ్రామ టిడిపి అధ్యక్షుడు మక్కెన శ్రీనివాసు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి కొండేపి నియోజకవర్గ తెలుగుదేశం మహిళా అధ్యక్షురాలు మంగపాటి ప్రశాంతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

### మహానాడులో ....



పామూరు, మేజర్‌న్యూస్: రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన దివంగత మాజీ ముఖ్యమంత్రి టిడిపి వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావు అని పామూరు మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు అన్నారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా బుధవారం కడప మహానాడులో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), గుంటుపల్లి శ్రీనివాసులు, పువ్వాడి రామారావు, తదితరులు పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు.

# ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకొని చీరాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా చీరాల బస్టాండ్ సెంటర్లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం కేకు కట్ చేశారు. ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధనరావు మాట్లాడుతూ తెలుగువారు గర్వించదగిన రాజకీయ నేతగా, సినీ నటుడుగా అరుదైన గుర్తింపు పొందిన మహోన్నతమైన వ్యక్తి అన్న నందమూరి తారక రామారావు అని అన్నారు. కార్యక్రమంలో గుద్దంటి చంద్రమౌళి, గంజి పురుషోత్తం, శ్రీరాం రమేష్, తేలప్రోలు నాగేశ్వరావు, గుమ్మ వెంకటేష్, నాదెండ్ల కోటేశ్వరరావు, నరాల తిరుపతి రాయుడు, సౌభాగ్య లక్ష్మి, గోసాల శ్రీను, ఆవుల అశోక్, షేక్ రబ్బాని, విష్ణు, మొలకల మధుబాబు, లావేటి తేజ, తదితరులు పాల్గొన్నారు. జాండ్రపేట దేశాయిపేట ఆనుమల్లిపేట ప్రాంతాలలో కూడా ఎన్టీఆర్ విగ్రహాలకి పూలమాల సమర్పించి కేక్ కట్ చేశారు.



## మహానాడులో ఎంపీ మాగుంటను కలిసిన మాజీ ఎంపీపీ బెల్లం

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఈ నెల 27, 28, 29 కడపలో జరిగే మహానాడు కార్యక్రమంలో భాగంగా బుధవారం రెండవ రోజు మహానాడు కార్యక్రమంలో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాస్ రెడ్డితో పాటు మాజీ ఎంపీపీ బెల్లం సత్యనారాయణతో పాటు మరో టిడిపి కార్యకర్తలు కలిశారు. ఈ మహానాడులో ప్రధానంగా ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాస్ రెడ్డి కోటి 50 లక్షల రూపాయలను మహానాడులో విరాళం ఇవ్వడం జరిగిందని మాజీ ఎంపీపీ బెల్లం సత్యనారాయణ విలేఖరులకు తెలిపారు.

# అంకమ్మతల్లి ఆలయంలో కిరీటం, నగదు చోరీ







జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఎన్ఎన్ కండ్రిక గ్రామంలో ఉన్న శ్రీ అంకమ్మ తల్లి దేవాలయంలో మంగళవారం అర్ధరాత్రి సమయమున గుర్తుతెలియని దుండగలు ప్రవేశించి అమ్మవారి వెండి కిరీటం హుండీలో ఉన్న నగదును చోరీ చేసినట్టు స్థానికులు తెలిపారు .అయితే ఈ విషయం జరుగుమల్లి పోలీసులకు సమాచారం అందించారు పోలీసులు వచ్చి ఆలయంలో తాళాలు పగలగొట్టి ఉన్న విషయాన్ని చూసి కిరీటం పై వెండి లేకపోవడం హుండీలు పగలగొట్టి ఉన్న గమనించారు. అమ్మవారి వెండి కిరీటం మహిళా భక్తులు 2021లో 500 గ్రాములతో చేయించి నా వెండి కిరీటం అప్పట్లో 47 వేల రూపాయలు వరకు చేయించి ఇప్పటిదాని విలువ 70000 పై భాగం ఉంటుందని స్థానికులు చెబుతున్నారు. అమ్మవారి ఆలయంలోనే దుండగులు ప్రవేశించి చోరీ జరగటంతో ఆ గ్రామ ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. గత వారం రోజు కిందట దావగూడూరు గ్రామంలో ఎస్సీ కాలనీలో ఆరుబయట నిద్రిస్తున్న గౌడపేరు నిర్మల మెడలో నాలుగు సవరణ బంగారును చోరీ జరిగిన సంఘటన కూడా పాఠకులకు తెలిసిందే. ప్రస్తుతం ఈ మండలంలో దొంగల భయం ప్రారంభం కావడంతో మండల ప్రజలు భయాందోళనకు గురవుతున్నట్టు వినికిడి వినిపిస్తుంది. ఇప్పటికైనా పోలీస్ యంత్రాంగం దొంగల భయం నుంచి కాపాడాలని మండల ప్రజలు కోరుచున్నారు.

## మహానాడులో వెంకటరెడ్డి, నాయకులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: తెలుగుదేశం ప్రతిష్ఠాత్మకంగా కడపలో నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమంలో రెండవరోజు బుధవారం మండల తెలుగుయువత ప్రధానకార్యదర్శి చెరుకుపల్లె వెంకటరెడ్డి, పలువురు నాయకులు, మండల తెలుగుయువత ప్రధానకార్యదర్శి చెరుకుపల్లె వెంకటరెడ్డి, భైరవకోన దేవస్థానం నిర్వాహకులు ముప్పాళ్ల శ్యామసుందరరాజు, జి.వెంకటరామరాజు, శ్రీనివాసులు, రాజశేఖర్, మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# ఉచిత మెగా వైద్యశిబిరానికి విశేష స్పందన

టంగుటూరు, మేజర్‌న్యూస్: శ్రీ అంగాళ పరమేశ్వరి దేవస్థానం నిర్వాహకులు టీ.గౌతం ఆధ్వర్యంలో ఒంగోలు కిమ్స్ వైద్యశాల వారి సౌజన్యంతో బుధవారం పురం సెంటర్లోని ఉప ఆరోగ్య కేంద్రం వద్ద జరిగిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతంగా జరిగి ప్రజల నుండి విశేష స్పందన కలిగింది. ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య తల్లి విజయలక్ష్మి, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ సతీమణి దామచర్ల నాగ సత్యలత, మాజీ సర్పంచ్ బెల్లం జయంత్ బాబు, మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్ చేతుల మీదుగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభకులు మాట్లాడుతూ టంగుటూరు పరిసర ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించుట కొరకు శ్రీ అంగాళ పరమేశ్వరి దేవి అమ్మవారి ఆశీస్సులతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించిన గౌతమ్‌కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఇలాంటి సేవా కార్యక్రమములు భవిష్యత్తులో కూడా కొనసాగించి పేద ప్రజలను ఆదుకోవాలని తెలిపారు. గౌతమ్ ఆధ్యాత్మికంగా మాత్రమే కాకుండా సేవా దృక్పథం ఉన్నందుకు సంతోషంగా ఉందని తెలిపారు. అలాగే వచ్చిన రోగులకు భోజన వసతి ఏర్పాటు చేయడం కూడాను హర్షించదగ్గ విషయం అని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో కిమ్స్ వైద్యశాల నుండి వచ్చిన పలువురు వైద్యులు 500 మంది రోగులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.



# మహానాడు సభకు భారీగా తరలివెళ్లిన టిడిపి శ్రేణులు





పొదిలి, మేజర్ న్యూస్: కడపలో జరుగుతున్న మహానాడు కార్యక్రమానికి బుధవారం మండలంలోని టిడిపి శ్రేణులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. రెట్టింపు ఉత్సాహంతో భారీ వాహనాల్లో కడప మహాసభకు తరలి వెళ్లి అక్కడ మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి తో కొద్దిసేపు మాట్లాడారు. కడపలో జరిగే మహానాడుకు తరలి వెళ్లిన వారిలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి ఎలమంద, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, జిల్లా అధికార ప్రతినిధి షేక్ యాసిన్, జిల్లా కార్యదర్శి ఎర్రం రెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ఏఎంసీ చైర్మన్ సయ్యద్ ఇమామ్ సాహెబ్, మాజీ శివాలయం చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, విద్యుత్ కాంట్రాక్టర్ తానికొండ వెంకటరావు, మద్దిరాల నరసారెడ్డి, తలమల్ల వెంకట్రావు, పుట్ట కొండలు, కల్లూరు సోమయ్య, కట్ట బ్రహ్మ రెడ్డి,షేక్ షబ్బీర్, మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలాని భాష, మాజీ ఎంపిటీసీ గాలి ముట్టి నరసింహారావు, మాజీ వార్డు సభ్యులు జ్యోతి మల్లికార్జున, ముని శ్రీను, రోళ్ళ శ్రీను, వీరిశెట్టి సురేష్ తదితరులు ఉన్నారు.

**సి.ఎస్.పురంలో...**



తెలుగుదేశంపార్టీ ప్రతిష్ఠాత్మకంగా కడపలో నిర్వహిస్తున్న మహానాడు సమావేశానికి రెండవ రోజు బుధవారం మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు అధ్వర్యంలో పలువురు మండల టిడిపి నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా మహానాడు సమావేశాలకు వెళ్లినవారిలో బి.వెంగయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు, యన్.సి.మాలకొండయ్య, జిల్లా షీప్ సొసైటి చైర్మన్ తోడేటి గోపి, సర్పంచ్ వెంకటస్వామి, బి.వెంకటాద్రి, జె.లక్ష్మీదేవి, పి.మాల్యాద్రి, బి.వెంకటరామయ్య, శేఖర్, వెంకటకొండయ్య తదితరులు ఉన్నారు.

## కడప మహానాడులో ఎమ్మెల్యేలను మర్యాదపూర్వకంగా కలసిన టిడిపి నాయకులు



పొదిలి, మేజర్న్యూస్: కడపలో జరిగే మహానాడు కార్యక్రమానికి బుధవారం నగర పంచాయతీ పరిధిలోని కంబాలపాడు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా విజయవాడ శాసనసభ్యులు వెలిగండ్ల రాము, తాడిపత్రి శాసన సభ్యులు జేసి అశ్వితరెడ్డిలను వారు మర్యాదపూర్వకంగా కలిశారు. శాసనసభ్యులను మర్యాద పూర్వకంగా కలిసిన వారిలో మాదాలవారిపాలెం సొసైటీడైరెక్టర్ బత్తిన ఓబయ్య, కంబాల పాడు గ్రామ పార్టీ అధ్యక్షులు ఆవులూరి కోటప్ప నాయుడు, జవాజి వెంకటేశ్వర్లు, యజమాని చెన్నకేశవులు, ఆవులూరి బాలకోటయ్య, కోవెలకుంట్ల ఎర్రయ్య తదితరులు ఉన్నారు.

## కోవిలంపాడులో ఎన్టీఆర్ జయంతి వేడుకలు



సి.ఎస్.పురం, మేజర్న్యూస్: విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, తెలుగు ప్రజల ఆరాధ్యదైవం, టిడిపి వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి యన్.టి. రామారావు జయంతి వేడుకలను బుధవారం మండలంలోని కోవిలంపాడు పంచాయతీ మిట్టపాలెం గ్రామంలో పంచాయతీ టిడిపి అధ్యక్షుడు అమడసాని బాలకేశవరెడ్డి అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం టిడిపి అభిమానుల ఆనందోత్సాహాలమధ్య బాలకేశవరెడ్డి, నాయకులు కేక్ కటింగ్ చేసి ఒకరికొకరు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కడప మహానాడులో మండల నాయకులు




పంగులూరు, మేజర్న్యూస్: కడపలో జరుగుతున్న పసుపు పండగ మహానాడులో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. మండల నాయకులు రావూరి రమేష్, కుక్కపల్లి ఏడుకొండలు, చింతల సహదేవుడు, జాగర్లమూడి సుబ్బారావు జేకేసి, గరిమిడి జగన్మోహన రావు, వలపర్ల సుబ్బారావు, వెంకటరామిరెడ్డి అమర్లపూడి చిన్న, పోతిన ప్రసాద్, పోద రామాంజినేయులు, రావూరి లక్ష్మణ్ నాయుడు తదితరులు మహానాడులో పాల్గొన్నారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా మండల నాయకులు రక్తదానం చేశారు. మండల నాయకుడు గరిమిడి జగన్ మోహన్ రావు, అలవలపాడు తెలుగు దేశం నాయకులు యరపనేని ప్రశాంత్ కుమార్ మహా నాడు రక్త దానం చేశారు

## దొనకొండలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు



దొనకొండ, మేజర్న్యూస్: ఆంధ్రుల ఆరాధ్య దైవం మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు దొనకొండ మండల పార్టీ అధ్యక్షులు మోడీ ఆంజనేయులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సెంటర్లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్కట్ చేసి పంచిపెట్టారు.మండల మాజీ అధ్యక్షులు నాగులపాటి శివ కోటేశ్వరరావు, మన్నెం గాలయ్య, శృంగారపు నాగసుబ్బారెడ్డి, దుగ్గెంపూడి చెంచయ్య, తోహిద్, పోతిపోగు చెన్నయ్య, పరుచూరి రామలింగయ్య, కమ్మ వెంకటనారాయణ, కొమ్ముతోటి సుబ్బయ్య, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మహానాడు బహిరంగసభను విజయవంతం చేయాలి

**– టీడీపీనేత మన్నేపల్లి కార్తీక్**



సి.ఎస్.పురం, మేజర్న్యూస్: తెలుగుదేశం కుటుంబ సభ్యులు పండుగలా ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే మహానాడు చివరిరోజు గురువారం జరగనున్న భారీ బహిరంగ సభకు మండలంలోని ప్రజాప్రతినిధులు నాయకులు అభిమానులు భారీసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని టిడిపి యువనేత, సిఎస్ పురం పంచాయతీ వార్డుమెంబర్ మన్నేపల్లి కార్తీక్ నాయుడు టిడిపి శ్రేణులను కోరారు. ఈ సందర్భంగా కార్తీక్ మాట్లాడుతూ ఎన్నికల్లో టిడిపి కూటమి ఘన విజయం సాధించి అధికారం చేపట్టిన తరువాత జరుగుతున్న పసుపు పండుగ మహానాడు కార్యక్రమంలో చివరిరోజు గురువారం జరిగే భారీ బహిరంగసభకు కనిగిరి నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత, శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నాయకత్వంలో మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, సీనియర్ నాయకుల అధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల నుండి టిడిపి ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయాలని మన్నేపల్లి కార్తీక్ టిడిపి కుటుంబ సభ్యులను కోరారు.

# మహానాడులో మండల టిడిపి నేతలు



తాళ్లూరు, మేజర్న్యూస్: తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమం కడపలో నిర్వహిస్తున్న సందర్భంగా తాళ్లూరు మండలం నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు మహానాడు ప్రాంగణంలో దర్శి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ గొట్టిపాటి లక్ష్మి ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో వెళ్లారు. కార్యక్రమంలో ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు మండల పార్టీ అధ్యక్షుడు మేడగం వెంకటేశ్వర రెడ్డి ఓబుల్ రెడ్డి, షేక్ కాలేశా వలి, గొల్లపూడి వేణుబాబు, నవులూరి సాగర్, కైపు రామకోటి రెడ్డి, రాచకొండ వెంకట్రావు పిన్నికి రమేష్ బాబు, పాశం సూరిబాబు, వెలుగు సుబ్బారావు, అంబటి గోవింద్ రెడ్డి, పేరి రెడ్డి, పరిశుద్ధ రావు, కైపు నాగార్జున రెడ్డి, కే.రామారావు తదితరులు పాల్గొన్నారు.

## మహానాడుకు పసుపుదళం



తర్లుపాడు, మేజర్న్యూస్: మండల కేంద్రమైన తెలుగు తమ్ముళ్లుకడపలోబుధ,గురువారాల్లో జరిగే మహానాడు కార్యక్రమానికి మార్కాపురం నియోజకవర్గ తర్లుపాడు మండలం నుంచి టీడీపీ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి సారధ్యంలో భారీగా శ్రేణులు తరలివెళ్లాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మ గౌరవాన్ని ప్రతిబింబిస్తూ టీడీపీ ఏర్పడిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల కాలంలోనేఎన్టీఆర్అధికారంలోకి రావటం చారిత్రక విశేషమన్నారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, టీడీపీ జాతీయ కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్లు పార్టీని సమర్థవంతంగా నడిపిస్తూ తిరుగులేని శక్తిగా పార్టీని మార్చారన్నారు. రాష్ట్ర అభివృద్ధికి చంద్రబాబు ఎంతో శ్రమిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ సీనియర్ నాయకులు ఈర్ల వెంకటయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు గౌతకట్ల సుబ్బయ్య, ప్రధాన కార్యదర్శి ఈర్ల పెద్ద కాశయ్య, గోను వెంకటేశ్వర్లు, షేక్ కాసింవలి, చిన్నఓం, మాజీ కోఆప్షన్ షేక్ అఫ్రోజ్, పిఎంసి చైర్మన్ జయరాం రెడ్డి, వెంకట్ రెడ్డి, జాన్సనియన్, సుబ్బారెడ్డి, బెనర్జీ, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీఆర్



ముండ్లమూరు, మేజర్న్యూస్: తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచం నలుమూలల వ్యాపింపజేసిన మహనీయుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని దర్శి నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు మేదరమెట్ల వెంకటరావు అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఎన్టీఆర్ 102 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి టిడిపి నేతలు నివాళులర్పించారు విగ్రహానికి తెలుగు తమ్ముళ్లు పూలమాల వేసిని వాళ్ల అర్పించారు. అనంతరం బస్టాండ్ సెంటర్లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉల్లగల్లు గ్రామంలో గల ఎన్టీఆర్ విగ్రహానికి టిడిపి నాయకులు పూలమాలలు వేసిన ని వాళ్ల అర్పించారు వాడవాడలా ఎన్టీఆర్ జయంతిని తెలుగు తమ్ముళ్ల ఘనంగా నిర్వహించారు

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న సచివాలయ సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా అన్నారు. బుధవారం మండలంలోని వెలిగండ్ల సచివాలయాన్ని ఆయన సందర్శించారు సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు అందుతున్న సేవల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యల కోసం ప్రతిరోజు ఎన్ని అర్జీలు వస్తున్నాయని ఎన్ని అర్జీలు పరిష్కరించారని అడిగి తెలుసుకున్నారు. సచివాలయానికి వచ్చే అర్జీలను సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. సమయపాలన పాటించని సిబ్బందిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా, పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి పనులు పరిశీలన




వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలో జరుగుతున్న ఉపాధి పనుల పర్యవేక్షణలో భాగంగా బుధవారం కంకణంపాడు, మొగల్లూరు గ్రామాలను ఏపీవో శ్రీనివాసనాయక్ పర్యవేక్షించారు. పనులకు హాజరవుతున్న కూలీలు పనివేళలు పాటించి, పని చేస్తే వారికి కనీస వేతనం దక్కుతుందని, ఈ విషయంలో మేట్లు కీలక పాత్ర పోషించాలి ఆయన తెలిపారు. ఉదయం ఆరు గంటలకు పని ప్రదేశానికి హాజరై 10.30 వరకు పని చేస్తే కూలి గిట్టుబాటు అవుతుంది అంతే తప్ప కూలీలను మేట్లు తప్పుదోవ పట్టించవద్దని ఆయన అన్నారు. పని నాణ్యత, మస్టర్‌లు పరిశీలించి, 18 సంవత్సరం లోపు పిల్లలు, బదులు పేర్లుతో పనికి రావద్దని, పనికి హాజరు కానీ వారికి హాజర్లు వేయొద్దని ఆయన తెలిపారు.

## శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో బుధవారం వేసవి విజ్ఞాన తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులచే కథలు చెప్పించుట, పుస్తకాలు చదివించుట, చిత్రలేఖనము, చదరంగం నేర్పించుట, వివిధ రకాల ఆటలు ఆడించుట జరిగినది. కొల్లి విజయలక్ష్మి విద్యార్థిని విద్యార్థులకు యోగ, సత్ప్రవర్తన గురించి, బ్రైన్ గేమ్స్, వ్యక్తిత్వ వికాసం గురించి వివరించుట జరిగినది. స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి కార్యక్రమం నిర్వహించుట జరిగినది. ఈ వేసవి సెలవలలో ప్రతిరోజు గ్రంథాలయంను ఉపయోగించుకోవాలని గ్రంథపాలకులు జి.వి.శివారెడ్డి తెలియచేశారు.

## మహానాడులో పుల్లారెడ్డి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: కడపలో జరుగుతున్న మహానాడు 2వ రోజు సభలో నగర పంచాయతీ పదో వార్డ్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి పల్లె పుల్లారెడ్డి సందడి చేశారు. స్థానిక నేతలతో కలసి సభకు వెళ్లారు.



# మహిళలను పారిశ్రామికవేత్తలను చేయడమే ప్రభుత్వ లక్ష్యం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామిక, వ్యాపారవేత్తను చేయడమే ప్రభుత్వం సంకల్పంతో పనిచేస్తుందని డి.ఆర్.డి.ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ కే.శ్రీనివాస్ అన్నారు కర్లపాలెం మండలం స్థానిక తిమ్మారెడ్డిపాలెం హైవే ప్రక్కన ఎ.పి.ఎం ఎన్. శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యములో సేర్ప్ వారి సౌజన్యముతో యూనియన్ బాంకు వారి ఆర్థిక సహాయముతో గుర్రపు శాల వెంకటేశ్వరమ్మ ప్రదానమంత్రి మంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ ప్రైజెస్ స్కీమ్ ద్వారా ప్రారంభించిన శ్రీ దుర్గా గానుగ ఆయిల్స్ మిల్లును ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్ , మినిస్ట్రీ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ అనిల్ కుమార్ కేంద్రప్రభుత్వము వారు కలసి ప్రారంభించారు. ఈ సందర్భముగా ప్రాజెక్ట్ డైరెక్టర్ మాట్లాడుతూ ప్రతి కుటుంబం ఆరోగ్యముగా వుడాలంటే కల్తీలేని ఆహారము తీసుకోవాలని అందులో ప్రదానమైనది ఆయిల్ కనుక మహిళా సంఘాలద్వారా ఉత్పత్తిచే సిన గానుగ ఆయిల్ నుమాత్రమే వాడాలని,ఇక్కడ అన్నిరకాల నూనెలు కల్తీ లేకుండా సరసమైన ధరలకు ఇవ్వటము జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మినిస్ట్రీ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ అరుణ్ కుమార్, డ్వామా పిడి విజయలక్ష్మి, ఏ పి డి సువార్తమ్మ, ఎల్డి ఎమ్ శివ రామ కృష్ణ,డి పి ఎమ్ ఎల్ హెచ్ రవీంద్ర బాబు, ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఇండియన్ బ్యాంక్ మేనేజర్ రత్న జ్యోతి, యూనియన్ బ్యాంక్ ఆర్డీఓ మనోజ్,ఎ, దమ్మనవారిపాలెం సర్పంచ్ వెంకటేశ్వరమ్మ, జగ్గయ్య, మండలసమాఖ్య ప్రతినిధులు ధనలక్ష్మి ,నసీమా వెలుగు కార్యాలయం సిసిలు శ్రీధర్ ,రాఘవ,శివ ప్రభ,యానిమేటర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని పరిశీలన



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలో ఏర్పాటి చేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేందాన్ని ఉమ్మడి ప్రకాశం జిల్లా బీసీ కార్పొరేషన్ ఈడీ వెంకటేశ్వర్లు పరిశీలించారు. ముందుగా అక్కడి కుట్టు మిషన్ శిక్షణ కేందంలో శిక్షణ పందుతున్న మహిళలతో మాట్లాడారు. వారు నేర్చుకున్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారి హాజరు పట్టిని పరిశీలించారు. అయన వారితో మాట్లాడుతూ మహిళలను కోటీశ్వర్లు చేయడానికే ప్రభుత్వం అన్నివిధాలుగా కృషి చేస్తుంది అన్నారు. కుట్టు మిషన్ శిక్షణ అనంతరం తీరి, నేర్చుకున్న విషయాలపై పరీక్ష నిర్వహించడం జరుగుతుంది అన్నారు. పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన వారికీ కొత్త కుట్టు మిషన్ అందించడం జరుగుతుంది అన్నారు. దీనితో పాటుగా సర్టిఫికెట్, ప్రభుత్వం ద్వారా వారి కేటగిరిలో లోన్ అందించి ఆర్థికంగా ఎదిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.అనంతరం యోగాంధ్రలో భాగంగా అందరు యోగ చేయాలని, తెలియని వారు నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అయన వెంట ఎంపిడిఓ రాజ్ కుమార్, విస్తరణ అధికారి రామ సుబ్బయ్య, పంచాయితీ కార్యదర్శి నారాయణ రెడ్డి మరియు సచివాలయాల సిబ్బంది వున్నారు.



## బిజెపి బలోపేతానికి కృషిచేయాలి - పివి.శివారెడ్డి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలో బిజెపి సంస్థాగత కమిటీల నియామకాలు పూర్తి చేసి గ్రామస్థాయిలో బిజెపి బలోపేతానికి కృషిచేయాలని బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు పి.వి.శివారెడ్డి శ్రేణులకు సూచించారు. బిజెపి సంస్థాగతంగా బలోపేతంపై మండలాల పర్యటనలో భాగంగా బుధవారం సి.ఎస్.పురం మండల బిజెపి నాయకుల సమావేశం బిజెపి కనిగిరి నియోజకవర్గ కన్వీనర్ కొండిశెట్టి వెంకటరమణయ్య ఆధ్వర్యంలో మండల బిజెపి అధ్యక్షుడు ఇండ్ల వెంకటసత్యం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో పివి శివారెడ్డి మాట్లాడుతూ మండలంలో బిజెపి క్రియాశీలక సభ్యత్వాలు పూర్తిచేసిన మండల కమిటీ నాయకులు అన్నిబూతు కమిటీలు, శక్తి కేంద్రాలు నిర్మాణం, మండల కమిటీ నియామకం చేపట్టి బిజెపిని గ్రామస్థాయిలో పటిష్ఠం చేయాలని అదేవిధంగా కేంద్రంలో నరేంద్రమోడీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం అమలుచేస్తున్న ప్రజాసంక్షేమ పథకాలు దేశాభివృద్ధిని ప్రజలకు వివరించి బిజెపి అభివృద్ధికి కృషిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు పాశంరామకృష్ణ, యం.సాయి, తోట రమణయ్య, రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## 'కృష్ణ మనోహర్'కు పద్మశాలి ప్రతిభా పురస్కారం






చీమకుర్తి, మేజరన్యూస్: పద్మశాలి విద్యార్థులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో పదవ తంగతిలో 593/600 మార్కులు సాధించిన చీమకుర్తి చేనేత కుటుంబానికి చెందిన విద్యార్థి 'శీలం వెంకటకృష్ణ మనోహర్' పద్మశాలి ప్రతిభా పురస్కారం 2025ను అందుకున్నారు. స్థానిక భావన రుషి స్వామి కళ్యాణ మండపంలో చీమకుర్తి పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో తృతీయ ప్రతిభ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శీలం వెంకట కృష్ణ మనోహర్‌కు పిడబ్ల్యుడి పిడి పి.విద్యాసాగర్, గుండె వైద్య నిపుణులు డాక్టర్ కె.వెంకటేశ్వర్లు, న్యూరాలజిస్ట్ డాక్టర్ గోపాలకృష్ణ, జిల్లా చేనేత సొసైటీ అధికారి అనుముల వెంకటేశ్వర్లు చేతుల చేతుల మీదుగా విద్యార్థి వెంకట కృష్ణ మనోహర్ ప్రతిభా పురస్కారంతో పాటు నగదు ప్రోత్సాహం, మెమోంట్‌తో ఘనంగా సన్మానించారు. చీమకుర్తి పట్టణంలో చేనేత కుటుంబానికి చెందిన టీ షాప్ యజమాని శీలం రాజా, తులసి దంపతుల తనయుడు విద్యార్థి శీలం వెంకట కృష్ణ మనోహర్ 10వ తరగతిలో 593/600 మార్కులు అత్యధికంగా సాధించి, చేనేత కుటుంబాలలో చీమకుర్తి మండలంలో టాపర్ నిలిచారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి మున్సిపల్ చైర్‌పర్సన్ జి.రాజ్యలక్ష్మి పూర్ణచందర్రావు, దేవస్థాన కమిటీ చైర్మన్ దొంతు వెంకట్రావు, రిటైర్డ్ టీచర్స్ దోమల పుల్లయ్య, దొంతు సోమయ్య, అవ్వారి ఆదినారాయణ, నూకల రాఘవ, ఉపాధ్యాయుడు రమేష్, జి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## వేమూరు ఎస్సైగా శ్రీనివాసరావు



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: వేమూరు నూతన ఎస్సైగా జి శ్రీనివాసరావు బుధవారం బాధ్య తలు చేపట్టారు.ఇక్కడ పనిచేసిన ఎస్ ఐ రవి కృష్ణ బదిలీపై వెళ్లడంతో ప్రకాశం జిల్లా సంతమాగులూరు ఎస్ ఐ గా పనిచేస్తున్న శ్రీనివాస రావు బదిలీపై వేమూరు వచ్చారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వేమూరు మండల పరిధి లోని గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపా లకు అడ్డుకట్ట వేసి,శాంతి భద్రతల పరిరక్షణకు నిరంతరం పని చేస్తానని పేర్కొన్నా రు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ ఐ శ్రీనివాస రావును పోలీస్ స్టేషన్ సిబ్బంది సాదర స్వాగతం పలికి సత్కరించారు.

# యోగాంధ్ర శిక్షణలో ఎంపిడివో, డిప్యూటీ ఎంపిడివో



కొమరోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కొమరోలులోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి, డిప్యూటీ ఎంపీడీవో బ్రహ్మయ్య ఆధ్వర్యంలో యోగాంధ్ర శిక్షణ కార్యక్రమాన్ని రెండవ రోజు కొనసాగించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ఎంపీడీవో సయ్యద్ మస్తాన్వలి మాట్లాడుతూ ఇంటర్నేషనల్ యోగ దినోత్సవం పురస్కరించుకొని ప్రభుత్వం యోగాంధ్రా సర్వేను నిర్వహిస్తూ యోగ శిక్షణలో ఉద్యోగులతో పాటు ప్రజలు కూడా పాల్గొనేలా అవగాహనపరిచి పోటీలు నిర్వహిం చటం యోగ పట్ల ఆసక్తులను చేయటం యోగ ప్రాముఖ్యతను యోగా వల్ల పొందే మేలులను వివరి ంచడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. యోగా వల్ల మానసిక శారీరక ఒత్తిడిని అధిగమిం చటమే కాకుండా ఫిట్నెస్ తో పాటు, ఆరోగ్యకరంగా ఉంటామని ఆయన తెలియజేశారు. అందుకే ప్రభు త్వం ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నం దున ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయ డమే కాకుండా, ఆరోగ్యాలను పరిరక్షించుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది, పొదుపు మహిళలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.





# వాడవాడలా ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

పొదిలి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు బుధవారం స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు 102 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి నగర పంచాయతీ కమిషనర్ కే.ఎల్ నారాయణరెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. శానిటరీ ఇన్స్పెక్టర్ మారుతీ రావు, ఏ.ఈ, మున్సిపల్ సిబ్బంది

**పెద్ద బస్టాండ్ సెంటర్‌లో..**

తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్య మంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు బుధవారం టిడిపి నాయకులు ఘనంగా ఈ సందర్భంగా స్థానిక పెద్ద బస్టాండ్ సెంటర్లోని నందమూరి తారక రామారావు విగ్రహానికి టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. కార్యక్రమంలో టిడిపి ముస్లిం మైనార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలాని భాష, మాజీ ఎంపిటిసి గాలి ముట్టి నరసింహా రావు, మాజీ వార్డు సభ్యులు జ్యోతి మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

**టిడిపి కార్యాలయంలో...**



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి.తారక రామారావు 102వ జయంతి వేడుకలు బుధవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్వీట్లుమంచి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు మీగడ.ఓబుల్ రెడ్డి,పట్టణం అధ్యక్షుడు ముల్లా. ఖుద్దూస్,మాజీ సర్పంచ్ కాటూరి నారాయణ ప్రతాప్, ఎండి గౌస్, ముల్లా రబ్బానీ, ముల్లా.గౌస్ బాషా,మౌలాలి, మూగచింతల తెలుగు యువత నాయకులు గుమ్మళ్ళ. సుబ్బారావు,వీరిశెట్టి. సురేష్, మాజీ వాడు సభ్యులు షేక్ షహీద్, వెలుగోలు వెంకటేశ్వర్లు, షేక్ రబ్బాని, ముల్లా రబ్బాని, మహిళా నాయకులు షేక్ మెహరున్నీసా బేగం, షేక్ షహనాజ్ బేగం తదితరులు పాల్గొన్నారు.

**కాటూరి వారి పాలెంలో ...**

నగర పంచాయతీ పరిధిలోని కాటూరి వారి పాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థపాక అధ్యక్షులు పద్మశ్రీ డాక్టర్ దివంగత నందమూరి తారకరామారావు 102 వ జయంతి వేడుకలు ఘనంగా ఈ సందర్భంగా నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అభిమానులకు పులిహోర పంచి పెట్టారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాటూరి నారాయణ రావు, మండల తెలుగు యువత అధ్యక్షులు పోపూరి నరేష్ బాబు,చిన్న చెరువు ప్రెసిడెంట్ చాగంటి కోటేశ్వరరావు, 19వ వార్డ్ అధ్యక్షులు మామిళ్లపల్లి వెంకటేశ్వర్లు(ఎంపీ), ఐటీడీపి రావిపాటి ఆంజనేయులు, కాటూరి వెంకట్రావు, రావిపాటి అశోక్, కార్యదర్శి నాగరాజు, చెన్నారెడ్డి వెంకటేష్,కొల్లా నరేంద్ర, 18వ వార్డు ఉపాధ్యక్షులు రాజశేఖర్, బిరుదుల మోషే తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకునే బాధ్యత ప్రజలదే



మార్టూరు, మేజర్‌న్యూస్: గ్రామాల్లో చెత్తను రిక్షాలపై వేసి పరిశుభ్రంగా ఉంటూ ఆరోగ్యం కాపాడుకోవాలి మార్టూరు మండల విస్తరణ అధికారి పి.రామాంజనే యులు అన్నారు. బుధవారం కొలలపూడి సచివాలయం లో సర్పంచ్ ఎం.సతీష్ కుమార్ అధ్యక్షతన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం జరిగింది. సైడ్ కాలువల్లో చెత్త వేయరాదని తెలిపారు. ఇటీవల కురిసిన వర్షానికి అంటువ్యాధులు రాకుండా ఆరోగ్య శాఖ చూడాలని అన్నారు. గ్రామ అభివృద్ధికి, పరిశుభ్రంగా ఉండేందుకు కృషి చేస్తున్నట్లు సర్పంచ్ సతీష్ కుమార్ తెలిపారు. గ్రామస్తులకు తడి చెత్త, పొడిచెత్త బుట్టలను పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో ఫీడ్ అసిస్టెంట్ నాగేశ్వరరావు, సచివాలయ సిబ్బంది, ఆశ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కాశినాయన ఆశ్రమంలో భోజనం ఏర్పాటు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీశ్రీ భగవాన్ కాశిరెడ్డి నాయన ఆశ్రమం కుంట నరవ రోడ్ గిద్దలూరు నందు ప్రతి బుధవారం భోజన సౌకర్యం ఏర్పాటు చేస్తున్న విషయం అందరికి తెలిసినదే ఈ బుధవారం దాత పాల్గొన్న కాశిరెడ్డి విశ్రాంత సూపర్నెంట్ ధర్మపత్ని రాజ్యం, ఇండ్ల రామాంజనేయరెడ్డి ధర్మపత్ని సరళ, దంతెర పల్లె కోటిరెడ్డి కుటుంబ సభ్యులు పేదల కోసం బుధవారం భోజన సౌకర్యం ఏర్పాటు చేశారు. శ్రీ శ్రీ భగవాన్ కాశిరెడ్డి నాయన సేవాశ్రమం తరఫున కమిటీ, బియస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు ధన్యవాదాలు తెలిపారు. ప్రతి బుధవారం భోజన సౌకర్యం ఏర్పాటు చేయడానికి దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూనూరు హనుమంత రెడ్డి, వేమన ఫౌండేషన్ దుగ్గా రాజశేఖర్ రెడ్డి, విశ్రాంత లెక్చరర్ వడ్డే వీరారెడ్డి, బిజెపి రాష్ట్ర కిసాన్ సెల్ కార్యదర్శి పిడతల రమేష్ రెడ్డి, విశ్రాంత ఆర్మీ ఉద్యోగి లింగారెడ్డి ఆర్ట్ ఆఫ్ లివింగ్ యువాచార్య కోటిరెడ్డి, తిరుమల టింబర్ డిపో యజమాని షేక్ షబ్బీర్, పలువురు కాశినాయన భక్తులు పాల్గొన్నారు.



## టంగుటూరులో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన టంగుటూరు ట్రంకు రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద మాజీ ముఖ్యమంత్రి, దివంగత నందమూరి తారక రామారావు 102వ, జయంతి వేడుకలు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బెల్లం జయంత్‌బాబు, మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, గ్రామ సర్పంచ్ మద్దిరాల మమత, టిడిపి సీనియర్ నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బెల్లం జయంత్ బాబు, చదలవాడ చంద్రశేఖర్ మాట్లాడుతూ సినీ రంగంలో తిరుగులేని కథానాయకుడిగా పేరు తెచ్చుకొని రాష్ట్ర ప్రజలకు సేవ చేయాలని ఉద్దేశంతో తెలుగుదేశం పార్టీని స్థాపించారని తెలిపారు. అనంతరం కేక్‌కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. ఈ కార్యక్రమం లో టంగుటూరు పట్టణ అధ్యక్షులు కామని నాగ శ్రీను, దయానందం, మక్కిన కోటేశ్వరరావు, మక్కిన హరిబాబు, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంతమాగులూరులో ఎన్టీఆర్ జయంతి



సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలోని కుందుర్రు గ్రామంలో ఎన్టీఆర్ జన్మదిన వేడుకలను టిడిపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. బాపట్ల పార్లమెంటు టిడిపి మహిళ కార్యనిర్వాహక కార్యదర్శి నాగుబోతు సుజాత ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ సెంటర్లోని ఎన్టీఆర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం 100 కేజీల కేక్‌ను కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో ఎడ్లపల్లి అనురాధ సులోచన మోటుపల్లి అరుణ సుధారాణి తదితరులు పాల్గొన్నారు



## ప్రజల గుండెల్లో దేవుడు ఎన్టీఆర్

పంగులూరు, మేజర్‌న్యూస్: తెలుగు ప్రజల గుండెల్లో దేవునిలా ఎన్టీఆర్ కొలిచై ఉన్నాడని, యుగపురుషుడు ఎన్టీఆర్ అని టిడిపి నాయకులు బాచిన చౌదరి బాబు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బాచిన త్రివేణి బాబు అన్నారు. మండల కేంద్రం పంగు లూరులోని బస్టాండ్ సెంటర్లో తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్య



మంత్రి నందమూరి తారక రామారావు 102 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం తెలుగు యువత ఆధ్వర్యంలో భారీ కేకును కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు తినిపిం చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బాచిన చౌదరి బాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు బాచిన త్రివేణి బాబు, మాజీ గ్రామ అధ్యక్షులు కుర్రా వెంకట్రావు, చిలుకూరి రామాంజనే యులు, రావూరి రంగారావు, వడ్డెంపూడి శ్రీకాంత్, చిలుకూరి నాగేశ్వరరావు, శ్రీనివాసరావు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధి తెలుగుదేశం ద్వారానే సాధ్యం

**తెలుగుదేశంపార్టీ నాయకులు మాగులూరి రమేష్**

పంగులూరు, మేజర్‌న్యూస్: గ్రామాభివృద్ధి తెలుగు దేశం పార్టీ ద్వారానే సాధ్యమని తెలుగుదేశం పార్టీ నాయకులు మాగులూరి రమేష్ అన్నారు. మండలంలోని అరికట్ల వారిపాలెంలో గ్రామపంచాయితీ నందు జరిగిన పారిశుధ్య నిర్వహణ, పీఎం సూర్యఘర్ గూర్చి జరిగిన గ్రామసభ కార్యక్రమం నిర్వహించారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి మాగులూరి రమేష్ , తెలుగుదేశం పార్టీ నాయకులు పూలమాలవేసి నివాళు లర్పించారు. పేద ప్రజల గుండెల్లో దేవునిలా ఎన్టీఆర్ కొలువై ఉన్నాడని, అరికట్ల వారి పాలెం ను అభివృద్ధి పథంలో నడిపిస్తామని నాయకులు రమేష్ అన్నారు. అనంతరం జరిగిన గ్రామసభలో గ్రామంలో పారిశుద్ధ నిర్వహణ గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు.



పీఎం సూర్యగర్ ద్వారా సోలార్ విద్యుత్ ను సబ్సిడీతో పొందవచ్చునని దీని ద్వారా ప్రతినెల కరెంటు ఉత్పత్తి చేయడం వలన కరెంట్ బిల్లులు కట్టే అవసరం కూడా లేదని ఉప ఎంపీడీవో సుమంత్ అన్నారు. ప్రజా ప్రతినిధులు మాగులూరి రమేష్ ,తానికొండ దయా శేఖర్, పుల్లెల బుచ్చిబాబు,మాగులూరి వీరాంజనేయులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలి

**భూగర్భ జలాల పెంపుకు చర్యలు చేపట్టాలి**
**జిల్లా అధికారుల సమీక్షలో జల జీవన్ మిషన్**
**కేంద్ర నోడల్ అధికారులు వాగేష్ తివారీ, దినేష్ కుమార్ పెరివార్**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : సవాళ్ళను అధిగమించి జిల్లాను సస్యశ్యామలం చేసేలా పథకాలను అమలు చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జలజీవన్ మిషన్ కేంద్ర ప్రభుత్వ నోడల్ అధికారులు వాగేష్ తివారీ, డా. దినేష్ కుమార్ పెరివాల్ చెప్పారు. జలజీవన్ మిషన్ కింద జిల్లాలో చేపట్టిన పనులను పరిశీలించేందుకు వచ్చిన వీరు జిల్లా కలెక్టరు ఏ. తమీమ్ అన్సారియాతో కలిసి బుధవారం సంబంధిత అధికారులతో ప్రకాశం భవనంలో సమావేశం నిర్వహించారు. ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ బాలశంకర రావు మాట్లాడుతూ జేజేఎం పనుల పురోగతిని పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. జిల్లాలోని నీటి వనరులు, నీటి పరీక్షా కేంద్రాలు, పైపు లైన్లు, కుళాయి కనెక్షన్ల గురించి తెలియజేశారు. జిల్లా కేంద్రంలోని తమ కార్యాలయంలో జల శక్తి కేంద్రాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. ద్వామాతో పాటు ఆర్‌డబ్ల్యుఎస్, ఇరిగేషన్, గ్రౌండ్ వాటర్ శాఖల సిబ్బంది ఈ కేంద్రంలో అందుబాటులో ఉంటారని, ప్రజలకు అవసరమైన సమాచారాన్ని అందిస్తారని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా ముందుగా జిల్లా వ్యాప్తంగా ఉన్న పరిస్థితిని తెలుసుకునేందుకు ఉన్నత స్థాయిలో ఈ సమావేశం నిర్వహించినట్లు చెప్పారు. భౌగోళిక పరిస్థితుల వలన సమస్యలు ఎదురవుతున్నా వాటిని సవాలుగా తీసుకుని సాగు, తాగు నీటి పరంగా ప్రజలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రత్యేక దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డిపిఓ గొట్టిపాటి వెంకటనాయుడు, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, ఇతర అధికారులు, థర్డ్ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.



## మహానాడుకు గొట్టిపాటి లక్ష్మి దంపతులు రూ.5 లక్షలు విరాళం

**– అభినందించిన సీఎం చంద్రబాబు నాయుడు**

దర్శి, మేజర్‌న్యూస్ : కడపలో జరుగుతున్న మహానాడుకు దర్శి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, లలిత్‌సాగర్ దంపతులు రూ.5లక్షల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి, లలిత్ సాగర్‌లను సిఎం చంద్రబాబు నాయుడు అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ లలిత్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ప్రజల భవిష్యత్తు అయిన తెలుగుదేశం పార్టీ నిర్వహణకు తన వంతు చిన్నపాటి విరాళం అందజేసినట్లు తెలిపారు. రెండు రోజులుగా జరుగుతున్న మహానాడు తనకెంతోస్ఫూర్తినిచ్చిందని ఆయన వెల్లడించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఐటీవిద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, సీనియర్ నాయకులు, శాసనసభ్యులు, మంత్రులు ప్రసంగాలు ఎంతో ఉత్సాహకరంగా సాగాయి అన్నారు. రాబోయే తరాలకు మహానాడు స్ఫూర్తిదాయకంగా నిలిచిందన్నారు.

## 30, 31 తేదీల్లో ఎంపి మాగుంట పర్యటన



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఈనెల 30, 31వ తేదీల్లో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి జిల్లా పర్యటన వివరాలను కార్యాలయ ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఉదయం 8 గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 11కి ఒంగోలులో స్థానిక కార్యక్రమాలలో పాల్గొంటారు. 12.30 గంటలకు మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. సాయంత్రం 6గంటలకు ఒంగోలులో స్థానిక కార్యక్రమాలలో పాల్గొంటారు. రాత్రి 7గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 31వ తేదీన ఉదయం 8 గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 10.30గంటలకు ఒంగోలులో దక్షిణ బైపాస్ దగ్గరున్న పాత జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరుగు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 1గంటకు మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలియజేశారు.

## మహానాడు సభలో టిడిపి నేతలు





**2వ రోజు ఉత్సాహంగా టిడిపి శ్రేణులు**

పామూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ మహానాడు రెండవ రోజు సమావేశం ఘనంగా జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తల సందడి నడుమ మహానాడు సభలు చురుకుగా జరిగింది. బుధవారం టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దన్ రావు, పామూరు మండల టీడీపీ అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు మహానాడు రెండవ రోజు సమావేశంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు కార్యక్రమానికి హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ యారవ రమా శ్రీనివాస్, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), పువ్వాడి రామారావు, గుంటుపల్లి శ్రీనివాసులు, గోళ్ళ వెంకటేశ్వర్లు (ఫైనాన్స్), గుర్రం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మహానాడులో గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: సమర్థత అంకితభావానికి నిదర్శనం దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ తిరునగరి జ్యోత్స్నా అన్నారు. మహానాడులో రెండవ రోజు వేదికపై నుండి టిడిపి మహిళా నేతల గురించి ప్రొఫెసర్ జోత్స మాట్లాడారు. డాక్టర్ లక్ష్మి సమర్థత అంకితభావం గురించి ఆమె మాట్లాడారు ప్రత్యర్థి పార్టీ నాయకులు ఎన్ని ఇబ్బందులు పెట్టిన దాడులు నిర్వహించిన ఎదురొడ్డి పోరాడిన దీ రవనిత డాక్టర్ లక్ష్మిని అన్నారు. మహానాడు వేదిక పైనుండి అతి తక్కువ కాలంలోనే రాష్ట్ర నాయకులు పొందిన నాయకురాలుగా డాక్టర్ లక్ష్మి చరిత్రలో నిలిచిపో తుందని మహిళా లోకానికి ఆమె ఆదర్శమని పలువురు మహిళలు అంటున్నారు.

# జూన్ 1 నుంచి రేషన్‌షాపుల ద్వారా రేషన్ పంపిణీ

**చెరువుకొమ్ముపాలెంలో రేషన్ షాపును సందర్శించిన జిల్లా కలెక్టర్**





ఒంగోలు, మేజర్‌న్యూస్ :రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జూన్ 1వ తేదీ నుండి రేషన్ షాపుల ద్వారా రేషన్ పంపిణీని చేపడుతున్న నేపథ్యంలో అందుకనుగుణంగా జిల్లాలో రేషన్ షాపుల వెరిఫికేషన్, ఆన్ లైన్ ప్రక్రియను ఈ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, పౌర సరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఒంగోలు మండల పరిధిలోని చెరువుకొమ్ముపాలెంలో ఏర్పాటు చేసిన రేషన్ షాపును సందర్శించి రేషన్ షాపు వెరిఫికేషన్, ఆన్ లైన్ ప్రక్రియను, సరఫరా చేసిన స్టాక్‌ను స్వయంగా పరిశీలించి, ఎంతమంది కార్డుదారులు వున్నారు. ఎంత రేషన్ సరఫరా చేశారు. తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జూన్ 1వ తేదీ నుండి రేషన్ షాపుల ద్వారా రేషన్ పంపిణీని చేపడుతున్న నేపథ్యంలో రేషన్ కార్డు దారులందరికి రేషన్ షాపుల ద్వారా రేషన్ పంపిణీ చేస్తున్న విషయాన్ని తెలియచేయాలని రేషన్ షాపు డీలర్‌ను ఆదేశించారు. అలాగే జిల్లాలో రేషన్ షాపుల వెరిఫికేషన్, ఆన్ లైన్ ప్రక్రియను ఈ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జిల్లా పౌర సరఫరా శాఖాధికారిని ఆదేశించారు. రేషన్‌షాపుల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ పటిష్టంగా అమలుచేయాలని సూచించారు.కలెక్టర్ వెంట ఒంగోలు ఆర్‌డిఓ, ఒంగోలు తహసిల్దార్, పౌర సరఫరాల శాఖ అధికారులు పాల్గొన్నారు.

## తెలుగువారి ఆరాధ్య దైవం ఎన్టీఆర్

**జయంతిలో ఎస్పీ ఘన నివాళి**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకుని బుధవారం ఉదయం ఒంగోలు అద్దంకి బస్టాండ్ సెంటర్లో గల నందమూరి తారక రామారావు విగ్రహానికి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి జిల్లా ఎస్పీ, పోలీస్ అధికారులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఒంగోలు వన్ టౌన్ సిఐ నాగరాజు, ఒంగోలు టు టౌన్ సిఐ శ్రీనివాసరావు,ఒంగోలు తాలూకా సిఐ విజయకృష్ణ, ఒంగోలు రూరల్ సిఐ యన్. శ్రీకాంత్ బాబు, ఆర్ఐ సీతారామిరెడ్డి, ఏఆర్ ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## మహానాడుకు భారీగా తరలిన టిడిపి శ్రేణులు



సంతమాగులూరు మేజర్‌న్యూస్: కడపలో జరుగుతున్న టిడిపి మహానాడుకు మండలం నుండి టిడిపి నాయకులు భారీగా తరలి వెళ్లారు బాపట్ల పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి సంతమాగులూరు ఏఎంసి ఛైర్మన్ తేలప్రోలు రమేష్‌బాబు మంత్రి గొట్టిపాటి ఆదేశాలతో ఈనెల 25వ తేదీన కడప చేరుకున్నారు మండల టిడిపి నాయకులు చేవూరి వాసురెడ్డి అట్లా పెద్ద వెంకట రెడ్డి పాత మాగులూరు సర్పంచ్ జిర్ర విజయ బాబు తేలప్రోలు వెంకటరావు ఆలూరి శ్రీనివాస రావు ముస్లిం మైనార్టీ నాయకులు మోతాదు భాష మల్లాది రాము ఏల్చూరు సైదా తరలివెళ్లారు.

# ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: టిడిపి వ్యవస్థాపకులు, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు జయంతి వేడుకలను బుధవారం స్థానిక మండల టిడిపి కార్యాలయంలో మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు అధ్వర్యంలో టిడిపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానుల హర్షధ్వానాల మధ్య కేక్ కటింగ్ చేసి ఒకరికొకరు తినిపించుకుని పలువురికి పంచిపెట్టారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తెలుగుదేశం స్థాపించి తొమ్మిది నెలల కాలంలో అధికారం చేపట్టి అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలుచేసిన మహనీయులు ఎన్టీ రామారావు అని అంతేకాకుండా రాజకీయంగా బడుగు బలహీన వర్గాలకు ఉన్నత పదవులు ఇచ్చి గుర్తింపు తీసుకువచ్చిన నేత ఎన్టీఆర్ అని సినీరంగంలో రాజకీయ రంగంలో రారాజుగా రాణించి తెలుగుజాతి కీర్తిప్రతిష్టలు ప్రపంచానికి తెలియజేసిన మహనీయుడు నందమూరి తారక రామారావు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు బి.వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, క్లస్టర్ ఇంచార్జి యన్.సి.మాలకొ ండయ్య, చెర్లోపల్లె సర్పంచ్ కామనబోయిన ఆర్.వెంకటస్వామి, నాయకులు పాములపాటి నరసయ్య, జె.లక్ష్మీదేవి, బత్తుల వెంకటాద్రి, బి.వెంకటరమణ, పోకల మాల్యాద్రి, బందారు వెంకటరామయ్య, నన్నసాని వరలక్ష్మయ్య, పి.గురుకృష్ణ, చావా చంద్రశేఖర్, షేక్ అబ్దుల్, లక్ష్మణ్, భూషణం పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## 30న యోగ శిక్షణ



ఉలవపాడు, మేజర్‌న్యూస్: యోగా దినోత్సవం సందర్భంగా ఈ నెల 30వ తేదీ ఉదయం11:00 గంటలకు ఎంపీడీఓ కార్యాలయం, ఇంచార్జ్ ఏ.పి.ఎం ఆధ్వర్యంలో వెలుగు కార్యాలయం, ఎంఈఓ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు మూడు బ్యాచ్ లుగా శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ ఎన్.విజయ తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయంలో సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ రెవెన్యూ అధికారులు, మండల స్థాయి అధికారులు, వెలుగు కార్యాలయంలో వివోఏలు, సీసీలు, ఉపాధి హామీ పథకం సిబ్బంది, ఎఫ్ఏలు, టిఏలు, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగే శిక్షణకు సూపర్వైజర్లు, అంగన్వాడి కార్యకర్తలు, ఎంఈఓ కార్యాలయ సిబ్బంది తప్పకుండా హాజరు కావాలని ఆమె తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని మండల తహశీల్దార్ కె.శ్రీనివాసులు, ఎంపిడిఓ విజయలు పర్యవేక్షిస్తారు.

## పేద వర్గాలకు బాసటగా నిలిచిన ఎన్టీఆర్



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని పేద వర్గాలకు బాసటగా నిలిచిన స్వర్గీయ నందమూరి తారక రామారావు చిరస్మరణీయులని భట్టిప్రోలు తహసీల్దారు ఎం శ్రీనివాసరావు అన్నారు.ఎన్టీఆర్ 102 వ జయంతి వేడుకలను స్థానిక మండల రెవిన్యూ కార్యాలయం లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ తన్నీరు లీలా ఆనంద ఫణి కుమార్,జేఏ, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్టీఆర్‌కు ఘన నివాళి

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సంతనూతలపాడులో బుధవారం గ్రామ టిడిపి అధ్యక్షులు బొడ్డు శంకర్ బాబు ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ సంతనూతలపాడు బస్టాండ్ సెంటర్ వద్దగల ఎన్టీఆర్ చిత్రపటానికి సంతనూతలపాడు బొడ్డు శంకర్ బాబు, నీటి సంఘాల అధ్యక్షులు చెరుకూరి శ్రీనివాసరావు, మన్నం రంగనాయకమ్ములు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల టీఎన్టీయుసి అధ్యక్షులు మందాడి వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు పావులూరి నారాయణస్వామి చౌదరి, కొప్పోలు శ్రీనివాసరావు, గుర్రం కృష్ణ, సాదినేని సుబ్బారావు, కే.ఆంజనేయులు, మట్టా పోలిశెట్టి, బి.నాగార్జున, మార్పుడి జనార్దన్, ఆర్.జార్జి, ఎస్‌కె మగ్బుల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ సేవా సమితి ఉచిత వైద్య శిబిరం



టంగుటూరు, మేజర్‌న్యూస్: ఎన్టీఆర్ సేవా సమితి, రావూరి వినీల మెమోరియల్ ఫౌండేషన్ నిర్వాహకులు తిరుమల రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 102వ జయంతి సందర్భంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని గ్రామ మాజీ సర్పంచ్ బెల్లం జయంత్ బాబు, మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, స్విమ్స్ వైద్యశాల డాక్టర్ శ్రీనివాసరావు ప్రారంభిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ సేవా సమితి నిర్వాహకులు తిరుమల రాధాకృష్ణ నిరంతరం ఉచిత వైద్య సేవలు నిర్వహించి పేద ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకుంటున్నారని కొనియాడారు. ఈ శిబిరంలో 280 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 135 మందికి కంటి ఆపరేషన్ అవసరమైనందున వైద్యశాలకు తరలించారు. 250 మంది రోగులకు గుండె, షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ వైద్యులు డాక్టర్ శ్రీనివాసరావు, శంకర్ కంటి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ చేతన, ధ్రువ, స్టాఫ్ రాంబాబు, ప్రసన్న కుమార్, సుభాషిణి, ఫౌండేషన్ ప్రతినిధులు గోపి సాయికృష్ణ, సుబ్బారావు, మురళి, మౌలాలి పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ....



ఉలవపాడు, మేజర్‌న్యూస్: స్థానిక జి.వి.ఎస్.ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జన్మదిన వేడుకలు ప్రిన్సిపాల్ డాక్టర్ జి.లక్ష్మీ సుధారాణి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు అధ్యాపకులు వై.సుధాకర బాబు మాట్లాడుతూ రామారావు వ్యక్తిగత జీవితం, నటనా వైభవాన్ని వివరించారు. ఇటువంటి మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ఉన్నత స్థానాలు అధిరోహించాలని కోరారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రామారావు రాజకీయ జీవితం గురించి వివరించారు. తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీక అన్న నందమూరి తారక రామారావు తెలుగుజాతి ఔన్నత్యాన్ని దశదిశలా వ్యాపింప చేశారని, ఆడపడుచులకు, బడుగు బలహీన వర్గాలకు అండగా వారు ప్రవేశ పెట్టిన కార్యక్రమాలు సదా ఆచరణీయమైనవని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## హైస్కూల్లో యోగాసనాలు



టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద బుధవారం యోగా ఆంధ్రా మాసోత్సవాలలో భాగంగా అధికారులు, ప్రజలు, విద్యార్థినీ విద్యార్థులు యోగా నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక పిఈటి టీచర్ యోగకు సంబంధించి శిక్షణను ఇచ్చారు. ఈ కార్య క్రమంలో మండల తహసిల్దార్ గుండ్లతోటి ఆంజనేయులు, మండలం ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి దేవసేన కుమారి, అధికారులు, ప్రజలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అనాథ వృద్ధాశ్రమంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు



వేటపాలెం, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, దివంగత నేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు "ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం" గా భావించి సమాజంలో ప్రతి ఒక్క పేదవాడి అభ్యున్నతి కోసం మరణం వరకు పోరాటం చేసిన వ్యక్తి నందమూరి తారక రామారావు పుట్టినరోజు సందర్భంగా చీరాల నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య ఆదేశానుసారం తెలుగుదేశం పార్టీ నాయకులు దోగిపర్తి బాలకృష్ణ ఆధ్వర్యంలో వేటపాలెం మండలం దేశాయ్ పేట పంచాయతీ నీలకంఠపురం నందు గల అనాథ వృద్ధాశ్రమం నందు బుధవారం టిడిపి నాయకులు నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం వృద్ధులకు, పేదలకు ఫ్రూట్స్, అన్నదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చుండూరు శంకర్, నాగాంజనేయులు, నాగార్జున, తెలుగుదేశం పార్టీ అభిమానులు, కార్యకర్తలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## 125 మందికి ఉచిత నేత్రవైద్య పరీక్షలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం శీలంవారిపాలెం గ్రామంలో శ్రీ కోదండరామస్వామి ఆలయంలో రెడ్డి సేవా మిత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో రేపల్లె ఫోకస్ కంటి హాస్పెటల్స్ వైద్యులు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్ కిషోర్ పాల్గొని 125 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వారిలో 40 మందికి కళ్ళజోళ్ళు,30 మందికి శుక్లాల ఆపరేషన్ అవసరమని గుర్తించారు. అవసరమైన వారికి మందులు అందజేశారు. కార్యక్రమంలో రెడ్డి సేవా మిత్ర ట్రస్ట్ అధ్యక్షులు నంగు గోవర్ధనరెడ్డి, ఏ. శ్రీనివాసరెడ్డి, ఎస్ రమేష్ రెడ్డి,ఎస్.శ్రీనివాసరెడ్డి, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

## సినిమా థియేటర్లలో తనిఖీలు



బాపట్ల మేజర్ న్యూస్: బాపట్ల పట్టణంలోని సినిమా థియేటర్లలో జిల్లా పౌర సరఫరాల ఇంచార్జ్ అధికారి, సబ్ డివిజన్ ఇంచార్జ్ ఆర్డీవో లవన్న ఆకస్మిక తనిఖీలు నిర్వహించి థియేటర్ల యాజమాన్యానికి పలు సూచనలు చేశారు. ఈ తనిఖీలలో పౌరసరఫరాల శాఖ అధికారులు, రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పామూరులో తారక రామారావు జయంతి



పామూరు, మేజర్‌న్యూస్: టిడిపి వ్యవస్థాపక అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పిలుపు మేరకు టిడిపి మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు ఆదేశాలతో ఎన్టీఆర్ జయంతి వేడుకలు బుధవారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో నిర్వహించారు.ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకుడు లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ సభ్యులు బొల్లా నరసింహరావు, పట్టణ టిడిపి అధ్యక్షుడు సయ్యద్ అమీర్ బాబు, పట్టణ ఉపాధ్యక్షుడు ఇర్రి కోటిరెడ్డి, మండల టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు దోలా శేషాద్రి, షేక్ గౌస్ బాషా, షేక్ హాజీ గౌస్, షేక్ ఖాజా రంతుళ్ళ, పోక వినోద్, సయ్యద్ ఖాదర్ బాషా, సలాం ఖాజా మోదీన్, అబ్బూరి శేషయ్య, వంకదారి వెంకటేశ్వర్లు, మల్లికార్జున, కోదండరామి రెడ్డి, షేక్ నాయబ్ రసూల్, సింగనపల్లి హాజీ మస్తాన్, మోహన్ రావు, దంతుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## రీ సర్వేతో రైతుకు తొలగిన చిక్కులు



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: స్థానిక మండల తహాశీల్దారు కార్యాలయంలో తహాశీల్దారు మేకా శ్రీనివాసరావు అధ్యక్షతన మండలంలోని ఆయా గ్రామాల వీఆర్వోలు,సర్వేయర్లుకు రీ-సర్వే పై సమీక్ష సమావేశం నిర్వహించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోరిగపూడి, కోనేటిపురం,పల్లికోన గ్రామాలు రీ సర్వే ను పూర్తిచేసుకొన్నాయని, సూరేపల్లి,భట్టిప్రోలు గ్రామాల డివిల్ఆర్ వర్క్ జరుగుచున్నదని తెలిపారు.రి-సర్వే జరిగిన గ్రామల ప్రజలు గతంలో జరిగిన ఆన్లైన్ కంప్యూటరీకరణ,అడంగల్ దోషాలు తొలగిపోయాయని, సర్వే నెంబర్లు,అనేక సబ్ డివిజనల్ కాక,ఒకే ఒక్క ఎల్.పి.ఎమ్ పై ఆన్లైన్,అడంగల్ రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారని సమావేశము నందు తహసీల్దారు శ్రీనివాసరావు తెలిపారు.

## పోలీస్ స్టేషన్ ఎస్సైగా పదవీ బాధ్యతలు తీసుకున్న అమరవర్ధన్



కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు పోలీస్ స్టేషన్ ఎస్సైగా జే. అమరవర్ధన్ బుధవారం ఉద్యోగ బాధ్యతలు తీసుకున్నారు ఈయన అమృతలూరు పోలీస్ స్టేషన్ నుంచి కొల్లూరుకి బదిలీ అవ్వగా ఇక్కడ పనిచేసిన జి. ఏడుకొండలు ఈఆర్ కి వెళ్లారు.

## నిఘా వ్యవస్థ పటిష్టం చేసిన పట్టణ పోలీస్



బాపట్ల, మేజర్‌న్యూస్: చోరీలు, రహదారి ప్రమాదాలు, ఘర్షణలో నిందితుల్ని పట్టుకునేందుకు పట్టణంలో పోలీసులు నిఘా వ్యవస్థపై దృష్టి సారించారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశానుసారం సమస్యాత్మక ప్రాంతాలలో అదునాతన టెక్నాలజీ కలిగిన సీసీ కెమెరాలును అమర్చే విధంగా చర్యలు తీసుకున్నారు. పట్టణంలోని రథం బజార్, చీలు రోడ్డు, కూడలిలో అసాంఘిక కార్యక్రమాల నివారణకు, ట్రాఫిక్ సమస్యల నియంత్రణకు పట్టణ సీఐ రాంబాబు సీసీ కెమెరాలు అమర్చారు.

## బాపట్లలో శిక్షణ పొందుతున్న ఆంధ్ర బీచ్ కబడ్డీ జట్టు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: పట్టణంలోని 33 వ వార్డు బాలకృష్ణాపురం మూడవ లైన్లో ఆంధ్ర ప్రదేశ్ మహిళా బీచ్ కబాడీ క్యాంపు నిర్వహణ మే 23 నుండి జరుగుతున్నాయి. జూన్ 4 వరకు 12 మంది క్రీడాకారులకు శిక్షణ అందించనున్నారు. వీరిలో ఎంపికైన క్రీడాకారులు 2025 జూన్ 5 నుండి 2025 జూన్ 8 వరకు కృష్ణాజిల్లా మచిలీపట్నం మంగినపూడి బీచ్ లో జరగనున్న 12వ నేషనల్ స్త్రీ పురుషుల బీచ్ కబాడీ పోటీలలో ఆంధ్రప్రదేశ్ నుండి ప్రాతినిధ్యం వహిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కబాడీ అసోసియేషన్ ట్రెజరర్, జిల్లా సెక్రెటరీ ఎం సుబ్బరాజు, పిడి కత్తి శ్రీనివాసరావు, టి స్వామి, పి నాగేశ్వరరావు, ఎం నాగేశ్వరరావు, కే అంకమ్మరావు, మహిళా జట్టు కోచ్ శైలజ, ఎం సాయి కుమార్, జి అమరేంద్ర, ఎం మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# బాలల సంరక్షణ కేంద్రాలు చట్ట పరిధిలో నడిపేలా పర్యవేక్షించాలి

సూర్య ప్రతినిధి బాపట్ల: బాలల ఆశ్రమాలు, సంరక్షణ కేంద్రాలు చట్ట ప్రకారమే నడిపేలా అధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. సిసిఐఆర్సి జిల్లా కమిటీ సమావేశం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బుధ వారం జరిగింది. బాలల సంరక్షణ కొరకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటు ఒదని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో 23 బాలల ఆశ్రమాలు, సంరక్షణ కేంద్రాల లైసెన్సుల పునరుద్ధరణకు సంబంధించిన దస్త్రాలు పునః పరిశీలన చేయాలన్నారు. ఆ సంస్థల పనితీరుపై క్షేత్రస్థాయిలో విచారించిన అధికారులు కమిటీకి నివేదించారు. కమిటీలోని



సభ్యులైన జిల్లా అధికారులు సంబంధిత దస్త్రాల నివేదికను పరిశీలన చేయాలన్నారు. కమిటీ నివేదికను కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. అనాథ బాలలకు ఆశ్రయం కల్పించే సంస్థలలో మౌలిక సదుపాయాలు, కనీస వసతులు, సిబ్బంది పనితీరు, అందిస్తున్న సేవలు, సంబంధిత దస్త్రాలను పరిశీలించిన తదుపరి లైసెన్సులు ఇవ్వాలన్నారు. శిశు గృహంలో ఆశ్రయం పొందుతున్న అనాథ శిశువులను దత్తతతో తల్లిదండ్రుల వద్దకు చేర్చాలన్నారు. ఇందు కొరకు సిడబ్ల్యూసి అనుమతులు పొందాలన్నారు. బాలల సంక్షేమం, సంరక్షణ ప్రభుత్వమే బాధ్యత వహిస్తున్నారు. వారి హక్కులకు భంగం కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జువెనల్ జస్టిస్ సంక్షేమ ప్రొబిషన్ అధికారిని సౌందర్య, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి రాధా మాధవి, కమిటీలోని సభ్యులైన వివిధ శాఖల జిల్లా అధికారులు, డి సి పి ఓ పురుషోత్తమరావు, బాలల సంరక్షణ, సంక్షేమ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి: సిపిఐ

కనిగిరి, మేజర్‌న్యూస్: సిపిఐ 8వ మండల మహాసభను యేరువారిపల్లి లోని గుజ్జుల ఎల్లమందరెడ్డి భవన్ నందు బుధవారం నిర్వహించారు. డి. హెచ్.పి.యస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్, ఖాదర్ మస్తాన్, జయంపు అంకమ్మలు అధ్యక్షవర్గంగా వ్యవహరించారు. మహాసభల ప్రారంభ సూచికగా యేరువారిపల్లి సిపిఐ సీనియర్ నాయకులు వై.ప్రభాకర్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలోముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి యంఎల్ నారాయణ మాట్లాడుతూ ఆగస్టులో జిల్లాలో జరగబోయే సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. కమ్యూనిస్ట్ పార్టీ ఉద్భవించి వంద



సంవత్సరాలు కావస్తుందని సిపిఐ పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని మన జిల్లాలో రాష్ట్ర మహాసభలను నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. గుజ్జుల యల్లమందరెడ్డి, గురుస్వామి రెడ్డి, కాకుమాను వెంకటేశ్వర్లు,దరిశి చెంచయ్య, పూల సుబ్బయ్య ఇలా ఎందరో మన జిల్లా నుండి కమ్యూనిస్టు పార్టీకి ప్రాతినిధ్యం వహించారని ఆయన అన్నారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు వెలిగొండ ప్రాజెక్ట్ ని పూర్తి చేస్తాం ప్రకాశం జిల్లా వాసుల త్రాగు సాగునీటి సమస్యలను తీరుస్తామని హామీలు ఇచ్చి గెలిచిన తర్వాత ఆ హామీలను గాలికి వదిలేసారు అన్నారు. జూన్ నెలలో దరిశిలో నిర్వహించబోయే జిల్లా మహాసభలను అలాగే ఆగస్టులో ఒంగోలులో నిర్వహించబోయే రాష్ట్ర మహాసభలను ప్రతి ఒక్కరు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం 30 మందితో నూతన మండల సమితిని ఎన్నుకోవడం జరిగింది. సిపిఐ మండల కార్యదర్శిగా జిపి రామారావు, సహాయ కార్యదర్శిగా గులాంను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది .ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వై రవీంద్రబాబు ,సయ్యద్ యాసిన్ ,బి సుబ్రహ్మణ్యం రైతు సంఘం నాయకులు గుజ్జుల బాలిరెడ్డి,పోతల ప్రభాకర్, గులాం,కాసిం పీరా,పుట్టా సుబ్బారావు,మాచవల్లి పూర్ణచంద్ర రాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ పవన్ కళ్యాణ్, పట్టణ కన్వీనర్ ఇస్రాజ్, గణేష్ పాల్గొన్నారు.

# ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టిన కారు

- ఇద్దరికి తీవ్ర గాయాలు
- అక్కయ్యపాలెం జంక్షన్ వద్ద జాతీయ రహదారిపై ఘటన
- క్షతగాత్రులను ఏరియా వైద్యశాలకు 108 లో తరలింపు





చీరాల రూరల్, మేజర్‌న్యూస్: చీరాల రూరల్ ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొనడంతో ఇద్దరికి తీవ్రగాయాలైన సంఘటన చీరాల ఒంగోలు జాతీయ రహదారిపై అక్కయ్యపాలెం జంక్షన్ సమీపంలో బుధవారం రాత్రి జరిగింది. వేటపాలెం నుండి చీరాల వైపు ఓ మహిళ వ్యక్తి ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తుండగా చీరాల నుండి ఒంగోలు వైపుకు వెళుతున్న కారు ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనంపై ఉన్నాయి ఇద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయి.అదే మార్గంలో ప్రయాణిస్తున్న చిన్నగంజాం తాసిల్దార్ ప్రభాకర్ రావు ప్రమాద స్థలం వద్ద ఆగి క్షతగాత్రులను పరిశీలించి స్థానికులను ప్రమాద తీరును అడిగి తెలుసుకున్నారు. స్థానికులు సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న 108 వాహనం క్షతగాత్రులను చికిత్స నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. క్షతగాత్రులు వేటపాలెం మండలం చల్లారెడ్డి పాలెం వాసులుగా తెలిసింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఎండియు వాహనాలను ఆపవద్దు - మా పొట్ట కొట్టొద్దు

వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: గడచిన నాలుగున్నర సంవత్సరాలుగా తెల్లరేషన్ కార్డు కలిగిన వారికి నిత్యవసర వస్తువులు ప్రభుత్వం నుండి నేరుగా ఇంటి వద్దకు సరఫరా చేస్తూ వారి తలలో నాలుకల మెలుగుతున్న ఎం డి యు వాహనాలను రద్దు చేయడం అమానుషమని ఎండియు వేమూరు మండల యూనియన్ అధ్యక్షులు సుజిత్ కుమార్ పేర్కొన్నారు.ఎం డి యు వాహనాలు రద్దుచేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా బుధవారం వేమూరు మండల రెవెన్యూ కార్యాలయం వద్ద ఎం డి యు వాహనాల యజమానులు, హెల్పర్లు నిరసన వ్యక్తం జేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో నిరుద్యోగులకు ఉపాధి కల్పించే క్రమంలో ఎండియు వాహనాలను వివిధ కార్పొరేషన్ ద్వారా అందించి పేద ప్రజలకు సైతం ఇంటింటికి నిత్యావసర వస్తువులను అందించే చర్యలు తీసుకోవడం



జరిగిందన్నారు.అంతే కాకుండా ప్రాణాపాయమైన కరోనా పరిస్థితుల్లో ప్రపంచాన్ని సైతం భయం గుప్పెట్లో ఉంచిన తరుణంలో ఎండి యు వాహనాల ద్వారా ప్రజలకు నిత్యవసర వస్తువులను సరఫరా చేస్తూ పలువురు ఉద్యోగులు కరోనా బారిన పడిన విషయాలను తద్వారా వారు పడిన కష్టాలను గుర్తు చేసుకున్నారు.ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా వ్యవహరించిన ఎండియు వాహనదారుల పట్ల ప్రస్తుత ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు చాలా దారుణమని విమర్శించారు.రాష్ట్రంలో దాదాపు 9260 మంది కి పైగా ఉన్న ఎండి వాహనదారులను విధుల నుంచి తొలగించడం ద్వారా సుమారు20,000 కుటుంబాలు జీవనోపాధిని కోల్పోయి ఇబ్బంది పడే పరిస్థితి నెలకొని ఉందన్నారు.కావున ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని ఈ చర్యను ఉపసంహరించుకోవాలని అంతేకాకుండా ఎండియు వహనదారులకు గతంలో రావాల్సిన బకాయిలను చెల్లించాలని మరియు వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ వేమూరు మండల తహసిల్దారు సుశీల కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎం డి యు ఆపరేటర్లు సుజిత్ కుమార్,రఫీ, అమరేశ్వర రావు,ప్రదీప్,శంకర్ మరియు మండల సిఐటియు కార్యదర్శి అగస్టీన్ తదితరులు పాల్గొని నిరసన తెలిపారు.

# తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని చాటిచెప్పిన మహనీయుడు ఎన్టీఆర్

దర్శి, మేజర్‌న్యూస్: తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు సంక్షేమానికి కొత్త బాట చూపిన సంఘసంస్కర్త అన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు అని దర్శి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. కడపలో రెండో రోజు జరిగిన మహానాడు కార్యక్రమంలో ఆమె పాల్గొని ఎన్టీఆర్ 102 జయంతి సందర్భంగా డాక్టర్ లక్ష్మి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజలకు కూడు గుడ్డ గూడు మూడు అవసరాల తీర్చడమే తన జీవితాశయంగా భావించిన ధీరో దత్తుడు అన్న ఎన్టీఆర్ అని అన్నారు. మండల వ్యవస్థతో పాలనా రంగాన్ని



ప్రజల వద్దకు తీసుకెళ్లాడన్నారు. మహానాడు సందర్భంగా ఏర్పాటుచేసిన మెడికల్ బ్లడ్ డొనేషన్ క్యాంపులో తాను భాగస్వామ్యం అవటం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తెలిపారు. ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా పేద ప్రజలకు విద్య వైద్య సేవలు అందిస్తున్న భువనేశ్వర్మ సేవలను మహిళలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యువనేత మంత్రి తనకు స్ఫూర్తి ప్రదాత నారా లోకేష్ అడుగుజాడల్లో నడిచి ప్రజలకు సేవ చేస్తానని దర్శి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాన ని డాక్టర్ లక్ష్మీ తెలిపారు. యువత ఎంతో ఉత్సాహంగా బ్లడ్ డొనేషన్‌లో పాల్గొని రక్త దానం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞత అభినందనలు డాక్టర్ లక్ష్మీ తెలిపారు.

# జిల్లాలో విధులు నిర్వహిస్తున్న నాలుగు శక్తి బృందాలు: ఎస్పీ



సూర్య ప్రతినిధి బాపట్ల : మహిళల భద్రతే ప్రధాన లక్ష్యంగా శక్తి బృందాలు ముమ్మరంగా గస్తీ నిర్వహిస్తున్నారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు జిల్లాలోని మహిళలకు రక్షణగా ఉండేందుకు సిఐ కె.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రతి సబ్ డివిజన్ పరిధిలో శక్తి బృందాలను ఏర్పాటు చేశారు. జిల్లాలో మొత్తం నాలుగు శక్తి బృందాలు విధులు నిర్వహిస్తున్నాయి. ఎస్పీ ఆదేశాలతో బుధవారం శక్తి బృందాలు రద్దీ ప్రదేశాలలో, రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, ప్రభుత్వ కార్యాలయాలు ఇతర ముఖ్యమైన ప్రదేశాలలో ముమ్మరంగా గస్తీ నిర్వహిస్తున్నాయి. మహిళల భద్రత, రక్షణ కొరకు అందుబాటులోకి తీసుకువచ్చిన శక్తి యాప్ ఆవశ్యకత, దాని ద్వారా అందించే సేవలు, నిక్షిప్తం చెయ్యబడిన సమాచారం, రిజిస్ట్రేషన్ చేసుకొనే విధానం తదితర విషయాల గురించి మహిళలకు, విద్యార్థులకు విస్తృతస్థాయిలో అవగాహన కల్పిస్తున్నారు. మహిళల భద్రతకు పెద్ద పీట వేస్తూ సాంకేతికత సహాయంతో మహిళలు, చిన్నారులపై జరిగే అఘాయిత్యాలకు చెక్ పెట్టేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా నూతనంగా ప్రారంభించిన శక్తి వాట్సాప్ నెంబర్ 79934 85111 గురించి అవగాహన కల్పించారు. ఆపదలో ఉన్న మహిళలు శక్తి వాట్సప్ నెంబరుకు వీడియో కాల్ (లేదా) నార్మల్ కాల్ (లేదా) మేసేజ్ చేసినా సంబంధిత కమాండ్ కంట్రోల్ రూమ్ కు సంకేతాలు వెళతాయని, వెంటనే శక్తి బృందాలు స్పందించి ఆపదలో ఉన్న మహిళలను ఆదుకోవడం జరుగుతుందని, ఈ నెంబర్ 24/7 అందుబాటులో ఉంటుందని తెలిపారు.

# యోగాంధ్ర సభ్యత్వ నమోదు ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోవాలి

సూర్యా ప్రతినిధి బాపట్ల: యోగాంధ్రలో సభ్యత్వ నమోదు లక్ష్యాలను చేరుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. యోగాంధ్ర కార్యక్రమాలు, సభ్యత్వ నమోదుపై జిల్లా మండల స్థాయి అధికారులతో బుధవారం ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. యోగాంధ్ర కార్యక్రమాలు బాపట్ల జిల్లాలో జయప్రదంగా నిర్వహించడానికి ట్రైనర్లకు సమర్థంగా శిక్షణలు ఇవ్వాలని సభ్యత్వ నమోదు, ట్రైనర్ల శిక్షణ కార్యక్రమాలపై నిర్లప్తంగా ఉండరాదని ఆదేశించారు. జూన్ 21వ తేదీన మెగా డే నిర్వహిస్తున్న నేపథ్యంలో జిల్లాలో 6,31,435 మందిని సభ్యులుగా చేర్చాల్సి ఉండగా ప్రస్తుతం1, 21,213 మంది సభ్యులయ్యారన్నారు. 35 మంది యోగా గురువులను ఎంపిక చేశామన్నారు. యోగా గురువులు 180 మంది మాస్టర్ ట్రైనర్లకు జిల్లా స్థాయిలో శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. మాస్టర్ ట్రైనర్లకు ఈ నెల 29 నుంచి జూన్ రెండో తేదీ వరకు శిక్షణలు కొనసాగుతాయన్నారు. మండల స్థాయిలో ఈనెల 31వ తేదీ నుంచి జూన్ 3వ తేదీ వరకు శిక్షణలు ఇవ్వాలని ఆదేశించారు. తదుపరి సచివాలయాల సిబ్బందికి, సభ్యులుగా తమ పేర్లు నమోదు చేసుకున్న వారందరికీ జూన్ 3 నుంచి 18వ తేదీ వరకు శిక్షణలు ఇవ్వాలని సూచించారు.



జాతీయస్థాయి కార్యక్రమం విశాఖపట్నంలో నిర్వహిస్తున్నందున అక్కడకు వెళ్లే వారిని ఎంపిక చేసి శిక్షణ ఇవ్వాలన్నారు. జిల్లాలో 477 గ్రామ, వార్డు సచివాలయాలు ఉన్నాయన్నారు. అందులో 3,500 మంది సచివాలయాల సిబ్బంది విధులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఒక్కొక్కరూ 300 మందిని సభ్యులుగా చేర్చాలని ఆదేశించారు. మాస్టర్ ట్రైనర్లకు సచివాలయాల సిబ్బందిని మ్యాపింగ్ చేయాలన్నారు. శాఖలకు నిర్దేశించిన లక్ష్యాల మేరకు సభ్యత్వ నమోదు చేపట్టాలన్నారు. అధికారులు, క్షేత్రస్థాయిలో సిబ్బంది నిర్లిప్తంగా వ్యవహరిస్తే వారిపై క్రమశిక్షణ చర్యలు ఉంటాయన్నారు. యోగా డే ముగిసే వరకు బాపట్ల పట్టణం రథం బజారులో ప్రతిరోజు యోగా శిక్షణలు నిర్వహించాలని పట్టణ కేంద్రాలు, మండలాలు, గ్రామాలలో జరిగే కార్యక్రమాలను ఎప్పటికప్పుడు యోగాంధ్ర వెబ్ సైట్ లో ఉదయం 8:30 నుంచి 9:30 గంటల లోపు ఫోటోలు, వివరాలను నిక్షిప్తం చేయాలన్నారు. కళాశాలలు, పాఠశాలల్లో విద్యార్థులకు గ్రామ, మండల, జిల్లా స్థాయిలో వివిధ రకాల పోటీలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఎ పి.డి. శ్రీనివాసరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ ఎస్ విజయమ్మ, డిపిఓ ప్రభాకర్ రావు, డిటిసి పరంధామరెడ్డి, ఎస్ఎస్ఏ ఏపీసీ నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# డియంహెచ్‌ఓని కలసిన 104 రీజనల్ మేనేజర్ మహ్మద్ కలీం

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి టి.వెంకటేశ్వర్లును 104 నిర్వహణ సంస్థ భవ్య హెల్త్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ రీజనల్ మేనేజర్ షేక్ మహమ్మద్ కలీం బుధవారం మర్యాద పూర్వకంగా ఒంగోలు డిఎం అండ్ హెచ్‌ఓ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా డిఎంహెచ్‌ఓ 104లో వైద్య సేవల గురించి



భవ్య ప్రతినిధులతో చర్చించారు. గ్రామాల్లో ప్రజానీకానికి మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు. జిల్లా మేనేజర్ షేక్ జిలాని, ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్స్ డి.కోటేశ్వరరావు, బి. శ్రీకాంత్, ఆర్.సుబ్రహ్మణ్యం, షేక్ అక్రమ్ పాల్గొన్నారు.



## మండలంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు

నాగులప్పలపాడు, మేజర్‌న్యూస్: మండలంలో ఉప్పుగుండూరు గ్రామంలో ఎన్టీఆర్ కాలనీ పవర్ ఆఫీస్ వద్ద ఎన్టీఆర్ జయంతి వేడుకలు టిడిపి యువ నాయకులు పిన్నక శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్టీ సెల్ యువ నాయకులు బాపట్ల పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షులు తిరుమల శెట్టి శీను పాల్గొని గ్రామ నాయకులతో కలిసి ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.. అనంతరం తిరుమలశెట్టి శీను మాట్లాడుతూ తెలుగుజాతి గర్వించదగ్గ వ్యక్తి నందమూరి తారక రామారావుని ఎస్ సి, ఎస్ టి ,బీసీ కులాల నుంచి ఎంతో మందిని గొప్ప నాయకులుగా తీర్చిదిద్దిన ఘనత ఆయనకే దక్కిందన్నారు ఈ కార్యక్రమంలో నల్లూరి భాస్కరరావు గడ్డిపాటి రామకృష్ణ బెల్లం శ్రీనివాసరావు, వడ్లమూడి కోటేశ్వరరావు, గుమ్మడి చిన్న, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## నాగులుప్పలపాడులో....




నాగులుప్పలపాడు గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద జయంతి వేడుకలను కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మారేళ్ల వెంకట శేషయ్య కార్యకర్తలతో కలిసి ఎన్టీఆర్ 102వ జయంతి కేక్ కట్ చేసి జయంతి వేడుకలను ప్రారంభించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మిఠాయిలు పంచుకుని కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం కార్యకర్తలు, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## 31న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ



సూర్య ప్రతినిధి బాపట్ల: ఎన్టీఆర్ భరోసా పింఛన్ నగదు పంపిణీ ప్రక్రియను ఈనెల 31వ తేదీన ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. జిల్లా మండల స్థాయి అధికారులతో బుధవారం వీక్షణ సమావేశం నిర్వహించారు. జూన్ ఒకటో తేదీన ఆదివారం సెలవు దినం కావడంతో ముందు రోజు పింఛన్ పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ విషయాన్ని లబ్ధిదారులకు తెలియపరచాలన్నారు. 30వ తేదీ రోజునే బ్యాంకుల నుంచి నగదు డ్రా చేయాలన్నారు. పింఛన్ నగదు పంపిణీలో అక్రమాలకు పాల్పడినా, నగదు పక్కదారి పట్టినా సంబంధిత ఉద్యోగులను విధుల నుంచి తొలగించడం, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. పింఛన్ పంపిణీ ప్రక్రియ జిల్లాలో సజావుగా సాగేలా అధికారులు ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు.ఈ సమావేశంలో డి ఆర్ డి ఎ పి.డి. శ్రీనివాసరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ ఎస్ విజయమ్మ, డిపిఓ ప్రభాకర్ రావు, డిటిసి పరంధామరెడ్డి, ఎస్ఎస్ఏ ఏపీసీ నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



బల్లికురవ, మేజర్‌న్యూస్: బడుగు బలహీన వర్గాల్లో రాజకీయ చైతన్యం తెచ్చిన ఘనత ఎన్‌టి రామారావుకే దక్కుతుందని బల్లికురవ మండల టిడిపి నాయకులు కొనియాడారు. మండల కేంద్రమైన బల్లికురవ నాలుగు కూడలిలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌టి రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి పేదలకు పండ్లు పంపిణీ చేశారు.

## కలెక్టరేట్‌లో ఘనంగా ఎన్టీఆర్ జయంతి



సూర్యా ప్రతినిధి బాపట్ల: నందమూరి తారక రామారావు జీవితాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శం తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు. స్థానిక బాపట్ల కలెక్టర్ కార్యాలయంలోని ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 102 జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ జయంతిని ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించడం జరిగిందన్నారు. ఎన్టీఆర్ రైతు కుటుంబంలో జన్మించి అంచెల అంచెలగా ఎదిగిన వ్యక్తి అని ప్రతి ఒక్కరూ ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. తెలుగు ప్రజల హృదయాలలో స్థిరస్థాయిగా నిలిచిపోయరని పేద ప్రజల కోసం రెండు రూపాయలకే కిలో బియ్యం ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. ఎన్టీఆర్ రాజకీయ ప్రవేశం తరవాత పేద ప్రజలు ఆత్మవిశ్వాసం కోల్పోకుండా ప్రజలలో ధైర్యం నింపారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరు పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి రాధా మాధవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ...



సూర్యా ప్రతినిధి బాపట్ల: క్రమశిక్షణ, కృషికి ఎన్టీఆర్ జీవితం దర్పణమని జిల్లా ఎస్పీ తుషార్ డూడి అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తెలుగు సినిమా మహానటుడు, ప్రజల మనసు గెలుచుకున్న పద్మశ్రీ, కళాప్రపూర్ణ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా బుధవారం స్థానిక పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి, ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ తెలుగు ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తిత్వం నందమూరి తారక రామారావు దని, గొప్ప నటుడిగానే కాక, రాజకీయాల్లో ప్రవేశించి సామాన్య ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిన ప్రజానాయకుడన్నారు. ఎన్నో విప్లవాత్మక సంస్కరణలు ప్రవేశపెట్టి, ప్రజల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. ఆయన క్రమశిక్షణ, కృషి, సమాజం పట్ల ఉన్న బాధ్యత మనందరికీ ఆదర్శంగా నిలవాలన్నారు. ఒక వ్యక్తి తన కృషితో సమాజంపై ఎంత ప్రభావం చూపగలడో ఆయన జీవితం తేటతెల్లంగా చూపిందన్నారు. అలాంటి గొప్ప వ్యక్తుల స్ఫూర్తితో పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది సమాజం పట్ల అంకితభావంతో, క్రమశిక్షణతో తమ బాధ్యతలు నిర్వర్తించాలన్నారు. నేటి యువత ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని, కృషి, పట్టుదలతో తమ లక్ష్యాలను చేరుకోవాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఆర్ఐ మౌలుద్దీన్, సిఐ కె.శ్రీనివాసరావు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మరణించిన తల్లి పార్థివదేహం రిమ్స్‌కి అప్పగింత



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఈనెల 24న కొత్తపట్నానికి చెందిన పొన్నం పోలయ్య భార్య పొన్నం దుర్గమ్మ అనారోగ్య కారణంతో రిమ్స్ వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందినది మృతురాలికి మూడు సంవత్సరాల బాబు ఉన్నాడు పొన్నం పోలయ్య దుర్గమ్మరోడ్లు పక్కన రైల్వే స్టేషన్ బస్టాండ్‌లో చిత్తు కాగితాలు, ఖాళీ ప్లాస్టిక్ డబ్బాలు ఏరుకుంటూ ఉంటారు వీళ్ళకి ఎక్కడ ఒక్క చోట స్థిరంగా నివాసంగా ఉండరు వారు ఏ ప్రాంతం వెళితే ఆ ప్రాంతం రైల్వే స్టేషన్ లోనూ బస్టాండ్ లోనూ వీధుల్లోనూ ఆశ్రమం పొందుతూ ఉంటారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న దుర్గమును భర్త పోలయ్య కొత్తపట్నం పల్లెపాళ్యానికి చెందిన ఆశా వర్కర్ పొన్నాడి యశోద ఏఎన్ఎం డి.రత్నకుమారి ఒంగోలు రిమ్స్ హాస్పటల్లో చేర్పించగా వైద్య సేవలు అందుకుంటూ ఈనెల 24వ తారీఖున మృతి చెందినది భార్య పార్థివ దేహానికి దహన సంస్కారాలు చేసి స్తోమత లేక పోలయ్య తన మూడు సంవత్సరాల బాబుని తీసుకుని వారి పార్థివదాహాన్ని ఒంగోలు రిమ్స్ హాస్పటల్లో వదిలేసి ఎవరికి చెప్పకుండా వెళ్లిపోయినాడు. ఒంగోలు రిమ్స్ వైద్యశాల సిబ్బంది దుర్గమ్మ దేహాన్ని ఒంగోలు రిమ్స్ హాస్పటల్ లో మార్చురీలో భద్రపరచరగా మూడు రోజులపాటు కొత్తపట్నం పల్లెపాలెం ఏఎన్ఎం ఆశా వర్కర్ పోలయ్య కోసం వెతుకుతూ ఉండగా చివరికి కావలిలో ఉన్నాడని తెలిసి కావలి నుండి పోలయ్యను బాబును తీసుకుని ఒంగోలు రిమ్స్ హాస్పిటల్‌కు తీసుకురావడంతో ఈ విషయాన్ని ఏఎన్ఎం ఆశ వర్కర్ జిల్లా పబ్లిక్ హెల్త్ నర్సింగ్ అధికారి ఎం.సుగుణ దృష్టికి తీసుకుని వెళ్లారు. డిపిహెచ్ఎన్ఓ ఈ విషయాన్ని హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బివి సాగర్ దృష్టికి తీసుకుని వెళ్ళగా వెంటనే బివి సాగర్ ఒంగోల్ రిమ్స్ హాస్పిటల్ లోని మార్చురి వద్దకు చేరుకుని మృతురాలి భర్త పోలయ్య సంప్రదించగా పోలయ్య నా భార్యకు దహన సంస్కారాలు చేసే స్తోమత నా దగ్గర లేదని నాకు నా భార్యకు బంధువులు ఎవరూ లేరని కొంతమంది ఉన్నా మమ్మల్ని పట్టించుకోరని నా భార్య పార్థివ దేహాన్ని హాస్పిటల్ వారికి అప్పగిస్తానని అదేవిధంగా బాబును పెంచే స్తోమత కూడా నా దగ్గర లేదని నేను ఎక్కడెక్కడో చిత్తు కాగితాలు వేరుకుంటూ ఉంటానని వాడిని సంరక్షించడం నావల్ల కాదని బాబును కూడా ఎవరికైనా ఇచ్చేస్తానని అని చెప్పగా వెంటనే స్పందించిన బివిసాగర్ ఈ విషయాలను ఒంగోలు రిమ్స్ హాస్పటల్‌లోని మెడికల్ కాలేజీలోని అనాటమీ డిపార్ట్మెంట్ హెచ్ఓడి, వైద్య కళాశాల మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్ చిరుతోటి సుధాకర్ బాబు దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన డాక్టర్ సుధాకర్ బాబు దుర్గమ్మ పార్థివదేహాన్ని ఒంగోలు రిమ్స్ వైద్య కళాశాలకు భర్త అంగీకార పత్రం ద్వారా దుర్గమ్మ పార్థివ దేహాన్ని రిమ్స్ వైద్య కళాశాలకు అప్పగించడం జరిగినది. మూడేళ్ల బాబు సంరక్షణ నిమిత్తం హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ బివి సాగర్ జిల్లా బాలల సంరక్షణ అధికారి, పి.దినేష్ కుమార్ దృష్టికి తీసుకుని వెళ్ళగా వెంటనే స్పందించిన దినేష్ కుమార్ ఒంగోలు రిమ్స్ హాస్పిటల్ వద్దకు చేరుకుని పోలయ్య పరిస్థితిని, బాబు పరిస్థితిని తెలుసుకుని ప్రత్యేక చొరవ తీసుకుని ఈ విషయాన్ని వెంటనే జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.హెన్నా సుజన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ సభ్యులు బి.పద్మావతి, జిల్లా బాలల సంక్షేమ కమిటీ సభ్యులు నీలిమ దృష్టికి తీసుకుని వెళ్ళగా బాబు సంరక్షణ రక్షణ నిమిత్తం తండ్రి పోలయ్య అంగీకారం ద్వారా మూడేళ్ల బాబును జిల్లా బాలల సంక్షేమ కమిటీ వారి ఆదేశాల మేరకు ఒంగోలు రాంనగర్‌లోని శిశు గృహాలు చేర్పించడం జరిగినది. అతి చిన్న వయసులో తల్లిని కోల్పోయి, భారం అనుకుని వదిలేసిన తండ్రి ప్రేమ ఆప్యాయతకు దూరమైన నాకు తల్లి లాగా అన్నదమ్ముల లాగా నాకు ఆశ్రయం కనిపిస్తున్న మీకు నమస్కరిస్తున్న అని బాలుడు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారికి, అభం శుభం తెలియని బాలుడు రెండు చేతులెత్తి నమస్కరించటం పలువురిని కంటతడి పెట్టించింది.

# ఆహార విజ్ఞాన కళాశాలలో ఎన్టీఆర్ జయంతి



బాపట్ల, మేజర్‌న్యూస్ : తెలుగు జాతికి ఆత్మగౌరవం కలిగించిన మహానటుడు, ప్రజానాయకుడు, దూరదృష్టి కలిగిన పాలకుడు, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ నందమూరి తారక రామారావు 102వ జయంతిని పురస్కరించుకుని, బుధవారం ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, డాక్టర్ ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రాంగణంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి అధ్యాపకులు, విద్యార్థులు కలిసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం. సర్దార్ బేగ్ మాట్లాడుతూ ఎన్టీఆర్ సినీరంగంలో మాత్రమే కాకుండా, రాజకీయ రంగంలో కూడా కొత్త చరిత్ర సృష్టించిన గొప్ప వ్యక్తి. తెలుగు ప్రజల గౌరవాన్ని ప్రపంచానికి చాటించిన నాయకుడు. ఆయన తన పాలనలో పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందుబాటులోకి తెచ్చి ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచారు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ ఇ. గౌతమి, డాక్టర్ సి.హెచ్. సోమేశ్వరరావు, డాక్టర్ ఎన్. వినోద్, డాక్టర్ ఎస్. బ్లెస్సి సాగర్, శ్రీమతి వై. అరుణ కుమారి,కె. నివేధిత అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పి. పద్మ, టీచింగ్ అసోసియేట్స్ డాక్టర్ దిలీప్ సేన్, లక్ష్మీ లావణ్య, నూకరత్నం, డాక్టర్ వినోద్ బాబు తదితర బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# మండల పార్టీ కార్యాలయంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ఆదేశాను సారం మండల పార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఆఫ్జాల్ అధ్యర్యంలో అన్న ఎన్టీఆర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్బంగా డాక్టర్ గ్లోరి యానెట్ సాపాటి, మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు మాట్లాడుతూ తెలుగు సినీ రంగంలో ఎదురులేని కథానాయకుడిగా, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడిగా, తెలుగు జాతికి ఆత్మగౌరవాన్ని, తెలుగు భాషా, సంస్కృతికి గౌరవాన్ని తీసుకువచ్చిన మహనీయుడిగా... బడుగు, బలహీనవర్గాల ప్రజల్లో రాజకీయ చైతన్యం కలిగించిన అభ్యుదయవాదిగా, పేదల సంక్షేమానికి బాటలు వేసిన ప్రజా నాయకుడిగా అన్న నందమూరి తారక రామారావు తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు అని తెలియజేశారు. తారకరాముడా.. తెలుగు నేల ఉన్నంత కాలం.. మీ కీర్తి అజరామరం..మీ జీవితం..తరతరాలకు స్ఫూర్తిదాయకం..మీ జన్మదినాన మహానాడు వేదికగా యావత్ తెలుగు ప్రజల తరపున శతకోటి వందనాలు సమర్పిస్తున్నాం. ఈ సందర్భంగా మండల పార్టి అధ్యక్షులు మహమ్మద్ ఆఫ్జాల్ మండల నాయకులతో కలసి కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు లక్కీంరాజు వెంకటపతి రాజు, కనుమూరి సాంబమూర్తి రాజు, నిజాం, దీనబాబు గ్రామ పార్టి అధ్యక్షలు మహమ్మద్ రజాక్,నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.





# రెట్టింపు ఉత్సాహంతో దర్శి తెలుగు తమ్ముళ్లు

దర్శి, మేజర్‌న్యూస్: కడప గడపలో జరుగుతున్న మహానాడు సందర్భంగా దర్శి తెలుగు తరములు రెట్టింపు ఉత్సాహంతో పాల్గొన్నారు. కడపలో రెండోరోజు మానాడు కార్యక్రమంలో తెలుగు తమ్ముళ్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. టిడిపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బ్లడ్ డొనేషన్ క్యాంపు వద్ద తెలుగు యువత పోటాపోటీగా రక్తదానం చేశారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు 102వ జయంతి వేడుకల్లో టిడిపి నేతలు ఉత్సాహంగా పాల్గొన్నారు. రక్తదాన శిబిరం వద్ద బాధ్యతలు చేపట్టిన దర్శి నియోజకవర్గం డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి చేపట్టారు. దర్శి నియోజకవర్గం లోని తెలుగు యువత పోటాపోటీగా రక్తదానం చేశారు. యువనేత డాక్టర్ కడియాల లలిత సాగర్, మాజీ ఎమెల్యే నారపుశెట్టి పాపారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ ఏఎంసీ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు దరిశి పట్టణ పార్టీ అధ్యక్షులు పుల్లలచెరువు చిన్న మండల పార్టీ అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు కురిచేడు మండల పార్టీ అధ్యక్షులు పిడతల నెమలయ్య దొనకొండ మండల పార్టీ అధ్యక్షులు మోడీ ఆంజనేయులు ముండ్లమూరు మండల పార్టీ అధ్యక్షులు కూరపాటి శ్రీను, తాళ్లూరు మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి వివిధ గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు భారీగా మహానాడు కార్యక్రమానికి హాజరయ్యారు.






## జిల్లా గ్రంధాలయంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని జిల్లా కేంద్ర గ్రంధాలయంలో బుధవారం వేసవి విజ్ఞాన శిబిరంలో కార్యక్రమాలలో భాగంగా 26వ రోజు 65 మంది విద్యార్థినీ, విద్యార్థులు హాజరైనారు. వేసవి విజ్ఞాన శిబిరంను జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి సందర్శించారు. ఈ సందర్భంగా యోగా, పుస్తకాలు చదవించడం, కథలు చెప్పించడం, ఫన్నీ సాంగ్స్ యాక్షన్స్, అక్షరాలతో అంత్యాక్షరి, చిత్రలేఖనం, స్పోకెన్ ఇంగ్లీషు తదితర వాటిల్లో శిక్షణ ఇచ్చారు. వేసవి విజ్ఞాన శిబిరంను జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి సందర్శించారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 102వ జయంతి సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి, ఉప గ్రంథ పాలకురాలు బొమ్మల కోటేశ్వరి, గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించటం జరిగింది. ఈ కార్యక్రమంలో టి.శ్రీనివాసరావు, దాసరి లక్ష్మీ ప్రసాద్, సృష్టి ఆర్ట్స్ అకాడమీ టి.రవీంద్ర, శిరీష, వి.వెంకయ్య, గ్రంథాలయ సిబ్బంది డి.సందీప్, యం.శివకుమారి, కార్యాలయ సిబ్బంది జి.శాంసన్, టి.కృష్ణవేణి, వై.మృదుల్ కుమార్, పాఠకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: మండలంలోని ఉలిచి గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 102వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ కమ్మవారి సేవా సమాఖ్య ట్రస్ట్ చైర్మన్ మండవ మురళీకృష్ణ పాల్గొన్నారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి, కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా తెలుగుదేశం మాజీ అధ్యక్షుడు చుంచు శేషయ్య, ఉలిచి గ్రామ టీడీపీ అధ్యక్షుడు చుంచు సింగయ్య, యర్రంనేని నరసింహారావు, యర్రంనేని వెంకట శేషయ్య, యర్రా అంజయ్య, మండవ సత్యనారాయణ, చుంచు రామాంజనేయులు, చుంచు లక్ష్మీనారాయణ, మన్న హరిబాబు కావూరి అశోక్, చోడవరపు శ్రీను, బోయిడీ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత జీవనానికి యోగాభ్యాసం అత్యుత్తమ మార్గం: ఎస్పీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఒంగోలు పోలీస్ కల్యాణ మండపంలో బుధవారం పోలీసులు యోగా సాధన చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మే 21 నుండి జూన్ 21 వరకు నిర్వహిస్తున్న యోగాంధ్ర –2025 వేడుకలలో భాగంగా ఏర్పాటు చేసిన యోగ కార్యక్రమంలో ఎస్పీ, పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొని యోగా గురువు సూచనలను అనుసరిస్తూ వివిధ యోగాసనాలను సాధన చేశారు. ఎస్పీ మాట్లాడుతూ పోలీసు సిబ్బంది రోజూ విధి నిర్వహణలో ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని, అలాంటి ఒత్తిడిని తగ్గించడానికి యోగా అత్యంత సమర్థవంతమైన మార్గమని, యోగా అంటే కేవలం ఆసనాలే కాదని, శరీరం, మనసు మధ్య సమతుల్యం ఏర్పరిచే గొప్ప విన్యాసాలని, మన జీవితంలో ఎదురయ్యే సవాళ్ళను ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంచుతుందని, ఏకాగ్రతన పెంచుటలో సాధనమన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో మెరుగైన ఆయురారోగ్యాలు యోగా ఒక దినచర్యగా మారాలని సూచించారు. సమతుల ఆహారం, యోగాసనాల ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. ప్రస్తుత పరిస్థితులలో యోగా అత్యంత ప్రాధాన్యత సంచరించుకుందని, ప్రపంచ వ్యాప్తంగా యోగాను గుర్తించి ఆచరిస్తున్నారన్నారు. నెల రోజులపాటు నిర్వహించనున్న ఈ 'యోగాంధ్ర' కార్యక్రమంలో భాగంగా యోగా యొక్క ప్రాముఖ్యతను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడానికి జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో జిల్లా పోలీసు శాఖ శాఖ కృషి చేస్తుందని తెలిపారు. జిల్లా ప్రజలు, యువత ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఒంగోలు తాలూకా సిఐ విజయకృష్ణ, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, ఒంగోలు టు టౌన్ సీఐ శ్రీనివాసరావు, టౌన్ ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల భద్రత, నేరాల నియంత్రణకే సీసీ కెమెరాల ఏర్పాటు: ఎస్ఐ



బల్లికురవ, మేజర్‌న్యూస్: మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ప్రధాన రహదారులలో ప్రజల భద్రత,నేరాల నియంత్రణ, నిందితులను గుర్తించడానికి సీసీ కెమెరాల ఏర్పాటు చేశామని స్థానిక బల్లికురవ ఎస్సై నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ నాగరాజు మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటుతో దొంగతనాలు నివారిం చేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు తదితర ఘటనలు జరిగిన పరిస్థితుల్లో సీసీ కెమెరాల ద్వారా వారిని గుర్తించి పట్టుకోవడానికి పోలీసులకు మూడో నేత్రంగా ఉపయోగపడుతుందన్నారు. ఇకపై ఏ నేరాలు, ఉల్లంఘనలు జరిగిన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో కనబడతాయని అన్నారు. స్థానిక బల్లికురవ మండల పరిధిలోని పలుచోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటుపై ప్రజానికం ఎస్ఐ నాగరాజుని అభినందించారు.

# దేశవ్యాప్తంగా కెనరా బ్యాంకులు రూ.25,30,000 కోట్లు లావాదేవీలు

## తిరుపతి సర్కిల్ జిఎం పాండురంగ మితంతయ్



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: దేశవ్యాప్తంగా కెనరా బ్యాంకుల ఆధ్వర్యంలో 25లక్షల30వేలకోట్ల రూపాయలతో లావాదేవీలు కొనసాగుతున్నట్టు కెనరా బ్యాంకుల తిరుపతి సర్కిల్ జనరల్ మేనేజర్ పాండురంగ మితంతయ్ పేర్కొన్నారు. సంతనూతలపాడులో బుధవారం సాయంత్రం ఆధునీకరణ కెనరా బ్యాంక్ శాఖను జిఎం పాండురంగ ప్రారంభించి అనంతరం ఖాతాదారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమానికి సంతనూతలపాడు కెనరా బ్యాంక్ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ జే ఆనంద్ కుమార్ అధ్యక్షత వహించారు. దేశ వ్యాప్తంగా పదివేలు కెనరా బ్యాంకు శాఖలు కలవని జిఎం పాండురంగ తెలిపారు. ఖాతాదారులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి ఒకపక్క బ్యాంకు మరొకపక్క వారి పరస్పర అభివృద్ధికి పాటుపడాలని జిఎం పాండురంగ కోరారు. దేశ వ్యాప్తంగా కెనరా బ్యాంకుల్లో 12 కోట్ల మంది ఖాతాదారులు ఉన్నట్టు ఆయన పేర్కొన్నారు. సంతనూతలపాడు లో బ్యాంకు ఏర్పడి 42 సంవత్సరములు అయిందని ఆయన తెలిపారు. . కెనరా బ్యాంకు ఆధ్వర్యంలో ఖాతాదాలకు అందిస్తున్న అన్ని పథకాలను సద్వినియోగపర్చుకోవాలని జిఎం పాండురంగ కోరారు. బ్యాంకు ఆధునీకరణ ద్వారా ఏసి, తదితర మౌలిక సౌకర్యాలను ఖాతాదారులకు కల్పించినట్టు ఏజీఎం. రాఘవేందర్ పేర్కొన్నారు. డాక్రా రుణాల వల్ల ప్రతి నెల మొదటి వారంలో స్థానిక కెనరా బ్యాంకు నందు రుణాలు చెల్లింపులు, నగదు డ్రా నిమిత్తం గంటలు తరబడి ప్రతి ఒక్కరు చిన్న పెద్ద తేడా లేకుండా క్యూలో నిలబడి వలసి వస్తుందని ఖాతాదారులు బొల్లినేని రామచంద్ర రావు, వెంకా రెడ్డి, శేషారావు, వెంకటరెడ్డి లు ఈ సందర్భంగా వాపోయారు. డాక్రా రుణాలు వసూళ్లకు సంబంధించి ప్రత్యేక కౌంటర్ ను ఏర్పాటు చేయనున్నట్టు జీఎం పాండురంగ, ఏజీఎం. రాఘవేందర్ ఈ సందర్భంగా ఖాతాదారులకు వివరించారు. . ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ రాజేష్, సిండికేట్ రైతు సేవా సహకార సంఘం మేనేజింగ్ డైరెక్టర్ ఎం. శంకర్ ప్రసాద్ కెనరా బ్యాంక్ సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

## మహానాడుకు తరలివెళ్ళిన నేతలు



పామూరు, మేజర్‌న్యూస్: కడపలో జరుగుతున్న మహానాడుకు దూబగుంట పంచాయతీ నుంచి టీడీపీ నేతలు భారీగా తరలి వెళ్లారు. టిడిపి దూబగుంట గ్రామ కమిటీ అధ్యక్షుడు దయిండే శివశంకర్ ఆధ్వర్యంలో బుధవారం తరలి వెళ్లారు.

# ఉప్పుగుండూరులో ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన





నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా, మాజీ ఎంపిపి ముప్పవరపు వీరయ్య చౌదరి స్మరించుకుంటూ మండలంలోని ఉప్పుగుండూరులో కమ్మవారి కల్యాణ మండపం ఆధ్వర్యంలో ఒంగోలు ఉపాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, లయన్స్ క్లబ్ సహకారంతో బుధవారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంకు విశేష స్పందన వచ్చింది. ఈ ఉచిత మెగా వైద్య శిబిరం నందు సుమారు 300 మందికి షుగరు, బిపి, ఈసిజి గుండె సంబంధ వైద్య పరీక్షలతో పాటు వివిద వ్యాధులకు సంబందించి వైద్యపరిక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందచేశారు. ఈ వైద్యశిబిరంలో ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ చివుకుల శ్రీధర్, ఎండోక్రైనాలజీ డాక్టర్ జయవర్ధన్, ఎముకలు, కీళ్ల వైద్య నిపుణులు డాక్టర్ ఉమాపతి చౌదరి, డాక్టర్ ప్రకాష్ చవల, రెస్పిరేటరీ మెడిసిన్, ఛాతీ వైద్య నిపుణులు డాక్టర్ అనిల్ కుమార్, సాధారణ వ్యాధులు, డయాబెటాలాజిస్ట్ డాక్టర్ గోనుగుంట్ల శ్రీనివాస్, స్త్రీ వైద్య సంతాన సాఫల్య నిపుణురాలు డాక్టర్ ఎస్.రాధ తదితరులు వైద్యపరిక్షలు నిర్వహించారు. మెగా వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి 15 రోజుల పాటు ఉచిత డాక్టర్ కన్సల్టేషన్, వైద్య పరీక్షలలో 50శాతం రాయితీ అందిస్తున్నట్లు ఉపాస్ హాస్పిటల్ డైరెక్టర్స్ డాక్టర్ ఉమాపతి చౌదరి, డాక్టర్ ప్రకాష్ చవల, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ అనపర్తి శ్రీనివాస్‌లు తెలియచేశారు. గుండె సంబంధ వైద్య పరీక్షలు చేయించుకోవడం వలన ముందస్తు ఆరోగ్య సమస్యలు గుర్తించి సరియైన వైద్య చేయించుకోవడానికి ఉపయోగకరంగా ఉంటుం దని ప్రముఖ గుండె వైద్యనిపుణులు, ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ చివుకుల శ్రీధర్ తెలిపారు. తొలుత టిడిపి నాయకులు వైద్యశిబిరం నిర్వహకులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు, మాజు ఎంపిపి వీరయ్య చౌదరి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అద్యక్షులు తేళ్ళ మనోజ్, కాట్రగడ్డ చంద్రబాబు, స్వర్ణ కిషోర్, శ్రీనివాసరావు, గోగినేని శేషగిరి, మున్నంగి వెంకట్రావు, గుమ్మడి చిన్న, మెట్టు వెంకట సుబ్బయ్య, డాక్టరు జి.సుబ్బారావు, బాబురావు, మాగులూరి సత్యనారాయణ, ఉపాస్ వైద్యశాల జనరల్ మేనేజర్ ఆనంద్, పిఆర్ఓ రాము, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులను కలసిన ఎస్పీ దామోదర్







ఒంగోలు, మేజర్‌న్యూస్: విజయవాడ నుండి కడపకు వెళ్తూ మార్గమధ్యంలో ఒంగోలు జిల్లా పోలీస్ కార్యాలయంలోని పోలీస్ గెస్ట్ హౌస్‌కు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ హరీష్ కుమార్ గుప్తాని ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్, పోలీస్ అధికారులు మర్యాద పూర్వకంగా కలిశారు. డిజిపితో పాటు ఇంటెలిజెన్స్ అడిషనల్ డీజీపీ మహేష్ చంద్ర లడ్డా, అడిషనల్ డీజీపీ (లా అండ్ ఆర్డర్) ఎన్.మధుసూదన రెడ్డి ఐపీఎస్ ఉన్నారు. జిల్లా ఎస్పీ వెంట అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ సూర్యనారాయణ, ఒంగోలు వన్ టౌన్ సిఐ నాగరాజు, ఒంగోలు టు టౌన్ సిఐ శ్రీనివాసరావు, ఒంగోలు తాలూకా సిఐ విజయకృష్ణ, ఒంగోలు రూరల్ సీఐ యన్. శ్రీకాంత్ బాబు, ఆర్ఐ సీతారామిరెడ్డి,ఎస్సైలు, సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా సచివాలయంలో ఎన్టీఆర్ జయంతి ఉత్సవం

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఉమ్మడిఆంధ రాష్ట్రప్రజల ఆశాజ్యోతి దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జన్మదినోత్సవాన్ని స్థానిక సచివాలయంలో ఈవోపీఆర్డి పోట్ల రామసుబ్బయ్య సచివాలయ కార్యాలయ సిబ్బందితో ఎన్టీఆర్ జన్మదినోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు కాగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్.కుఆయన చేసిన సేవలు మరువలేని అని గుర్తు చేశారు ఆంధ్ర రాష్ట్రానికి దేశంలోనే పేరు ప్రఖ్యాతులు తెచ్చిన మహనీయుడని అన్న తారక రామారావును ఘనంగా కొనియాడారు.





## ప్రభుత్వ కార్యాలయాల్లో ఎన్టీఆర్ జయంతి

దర్శి మేజర్ న్యూస్. దర్శి నియోజకవర్గం లోని ప్రభుత్వ కార్యాలయాల్లో స్వర్గీయ నందమూరి తారక రామారావు 102 జయంతి వేడుకలను అధికా రులు ఘనంగా నిర్వహించారు దరిశి ముండ్లమూరు తహసీల్దార్ కార్యాల యాల్లో ఎన్టీఆర్ జయంతిని ఘనంగా నిర్వహించారు ఎంపీడీవో కార్యాలయం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి అధికారులు నివాళులర్పించారు. ప్రభుత్వం ఎన్టీఆర్ జయం జయంతిని అధికార దినంగా ప్రకటించడంతో అధికారులు ఎన్టీఆర్ జయంతిని ఆయా కార్యాలయాల్లో నిర్వహించారు





## రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు చేస్తే సహించలేదు

### ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండానే ఆక్రమాలను తొలగిస్తాం

### హెచ్చరించిన కమిషనర్ కేఎల్ నారాయణరెడ్డి

పొదిలి, మేజర్‌న్యూస్: రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు చేసే ఇకపై సహించే ప్రసక్తే లేదని నగర పంచాయతీ కమిషనర్ కే ఎల్ నారాయణ రెడ్డి తేల్చి చెప్పారు. బుధవారం ఆయన స్థానిక విశ్వనాధపురం లోని బస్టాండ్ సెంటర్, ప్రధాన రోడ్డు, కాలేజీ రోడ్లలో తిరిగి రోడ్లను ఆక్రమించుకొని వ్యాపారం చేస్తున్న వారికి అవగాహన కల్పించి వెంటనే ఆక్రమణలను తొలగించాలని ఆదేశించారు. అలాగే పట్టణములో కాలువలు, రోడ్లు మీద ఉన్న ఆక్రమణలను సిబ్బందిచే తొలగించారు. మిగిలిన వారు స్వచ్ఛందంగా ఆక్రమణ ప్రదేశాన్ని ఖాళీ చేయాలని లేకుంటే ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండానే నగర పంచాయతీ సిబ్బందిచే తొలగించడం జరుగుతుందన్నారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించి ఆక్రమణలను స్వచ్ఛందంగా తొలగించుకోవాలని కోరారు. నగర పంచాయతీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పేర్కొన్నారు. లేకుంటే చట్ట పరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఆయన వెంట నగర పంచాయతీ శానిటరీ ఇన్స్పెక్టర్ మారుతీ రావు, నగర పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## హెూత్స్ సంస్థ అగ్రికల్చరల్ వాలంటీర్లకు వర్క్ షాప్



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండలంలోని పీవీపురం బాలకీర్తి నిలయంలో హెూత్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 'యిఫర్' ఇంటర్నేషనల్ వారి సహకారంతో కొమరోలు, బేస్తవారిపేట మండలాలకు చెందిన 45 మంది అగ్రికల్చరల్ వాలంటీర్లకు రైతు ఉత్పత్తిదారుల సంస్థ నాయకత్వం, పాలనపై వర్క్ షాప్‌ను సంస్థ ఉపాధ్యక్షులు ఓసీహెచ్ నరసింహులు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా 'యిఫర్' ఇంటర్నేషనల్ సంస్థ ప్రతినిధి డాక్టర్ శ్యామ్ కట్టా మాట్లాడుతూ పేద కుటుంబాలలో పేదరికం, ఆహార సమస్యలను నిర్మూ లించడానికి మహిళా రైతులతో భాగస్వామ్యం చేస్తామని, బలమైన మార్కెట్ అనుసంధానాలతో లాభదాయకమైన, స్థిరమైన వ్యాపారాలను నిర్మించడానికి రైతులు కలిసి పని చేయడంలో సహాయపడే సాధనాలు, శిక్షణ మరియు వనరులను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ మహిళా రైతులతో నిర్మాణం, పరిపాలనా విధానం, వ్యవసాయ ఉత్పత్తుల ద్వారా చిన్న రైతులు తమ కుటుంబాలకు సరిపడా ఆహారాన్ని ఉత్పత్తి చేసు కోవడానికి అవగహన కల్పించటం జరిగిందని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్ర మంలో ట్రైనర్స్ డాక్టర్ ఎన్వీఆర్ గణేష్, మిస్టర్ బెన్‌హర్‌లు కమ్యూనికేషన్ స్కిల్స్‌పై అవగాహన కల్పించారు. సంస్థ కార్యదర్శి కే.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రానున్న రోజుల్లో కోమరోలు, బేస్తవారిపేట మండలాల్లోని 3000 మంది మహిళా రైతులతో గ్రామ స్థాయి, మండల స్థాయి రైతుల స్వయం సమృద్ధి కొరకు హెూత్స్ సంస్థ పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 45 మంది అగ్రికల్చరల్ వాలంటీర్లు, హెూత్స్ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## హెల్మెట్ వాహనదారులకు రక్ష

టంగుటూరు, మేజర్‌న్యూస్: హెల్మెట్ వాహనదారులకు రక్షా అని ఎస్సై వి.నాగమల్లేశ్వరరావు పేర్కొన్నారు. టంగుటూరు టోల్ ప్లాజా వద్ద బుధవారం హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వాహన వాహనదారులను ఆపి ఎస్ఐ నాగమల్లేశ్వరరావు హెల్మెట్ వాడకం మీద అవగాహన కల్పిస్తూ మాట్లాడుతూ కోర్టు ఎన్నిసార్లు చెప్పినా వాహనదారులలో మార్పు లేదని ఆవేదన చెందారు. హెల్మెట్ లేకుండా ప్రయాణించటం వలన రోడ్డు ప్రమాదంలో మరణిస్తున్నారని, కాబట్టి ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ వాడుకొని సురక్షితంగా ఉండాలని వాహనదారులను ఎస్సై వి.నాగమల్లేశ్వరరావు హెచ్చరించారు.